

ధర్మంచండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ వివాహాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతిని కలిసిన కిషన్ రెడ్డి

న్యూ ఢిల్లీ,జూన్ 14 (వార్తాప్రభ) : కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి ఇవాళ (శుక్రవారం) భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రిగా గురువారం కిషన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ సహాయమంత్రి సతీశ్ చంద్ర దూబే తో కలిసి,రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతిలను గౌరవప్రదంగా కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి,కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి, సహాయ మంత్రి సతీశ్ దూబేలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

సంపుటి : 23 | సంచిక : 94 | దినం : 15-6-2024 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- | ఎడిటర్ : వీర్ల శ్రీ రామ్ యాదవ్

ఆరుద్రకు ముఖ్యమంత్రి అభయం!

- సీఎంను కలిసిన కాకినాడకు చెందిన బాధిత మహిళ ఆరుద్ర
- తనను కలవడానికి ఆరుద్ర ప్రయత్నించిందని తెలిసి సచివాలయానికి పిలిపించి మాట్లాడిన సిఎం చంద్రబాబు
- ఆరుద్ర కుమార్తె ఆరోగ్య ఖర్చులకు రూ.5 లక్షలు సాయం ప్రకటించిన సీఎం..పెన్షన్ పై హామీ

అమరావతి,జూన్ 14 (వార్తాప్రభ) : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కాకినాడకు చెందిన ఆరుద్ర అనే మహిళ కలిశారు. వెలగపూడి సచివాలయంలో శుక్రవారం సీఎం చంద్రబాబును తన కుమార్తెతో వచ్చి కలిశారు. కాకినాడకు చెందిన ఆరుద్ర గత ప్రభుత్వ హయాంలో తాను ఎదుర్కొన్న సమస్యలు, వేధింపులను ముఖ్యమంత్రికి వివరించారు. తన కుమార్తె సాయిలక్ష్మీ చంద్ర కు వెన్నులో కణితి ఏర్పడటంతో తీవ్ర అనారోగ్యం పాలయ్యిందని సీఎం దృష్టికి తీసుకొచ్చారు. గతంలో బిడ్డ వైద్య ఖర్చుల కోసం తన ఆస్తులు అమ్ముకునే ప్రయత్నంలో తనకు ఎదరైన కష్టాలను ఆమె వివరించారు. అమలాపురంలో తన స్థలం విక్రయంలో ఇప్పటికీ ఇబ్బందులకు గురి చేసి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని సీఎం ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుద్ర సమస్యలపై స్పందించిన సీఎం కుమార్తె సాయిలక్ష్మీ చంద్ర కు రూ.5 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. ప్రతి నెలా రూ.10 వేల పెన్షన్ అందించనున్నట్లు తెలిపారు. కోర్టులో ఉన్న స్థల వివాదంపై ప్రభుత్వ పరంగా ఎంత వరకు సాయం చేయవచ్చనేది కూడా పరిశీలించి అండగా ఉంటామని ముఖ్యమంత్రి తెలిపారు. చంద్రబాబు గెలుపుతో తన కష్టాలు తీరిపోయినట్లు అనిపించిందని, ఇప్పుడు ఎంతో ధైర్యంగా ఉందని ఆమె భావోద్వేగానికి గురయ్యారు. సిఎం ఇచ్చిన భరోసాతో ఆరుద్ర సంతోషం వ్యక్తం చేశారు. గతంలో తన సమస్యను అప్పటి సిఎం దృష్టికి తీసుకెళ్లేందుకు తాడేపల్లి క్యాంపు కార్యాలయం వద్ద ప్రయత్నించగా స్పందించలేదని ఆమె అన్నారు. పైగా ఎదురు కేసులు పెట్టి, వివాదాలు సృష్టించి తనను మానసిక హింసకు గురిచేశారనీ, పిచ్చిదాన్ని అనే ముద్ర వేశారని ఆరుద్ర కన్నీటిపర్యంతం అయ్యారు. ఆరుద్ర కష్టాలు విన్న ముఖ్యమంత్రి ధైర్యంగా ఉండాలని, అండగా ఉంటానని ఆమెకు హామీ ఇచ్చారు.

ముఖ్యమంత్రి ఆలోచనలను ఆచరణలో పెడదాం

- ప్రభుత్వ సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రజలకు చేరువ చేద్దాం
- రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

విజయవాడ, జూన్ 14 (వార్తాప్రభ) : రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరచి దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలపాలన్న గౌరవ ముఖ్యమంత్రి ఆలోచనలను ఆచరణలో పెట్టడంతో పాటు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికీ చేరువ చేయడంలో సమాచార, పౌర సంబంధాల శాఖ సఫలీకృతమయ్యేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలుబీ గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలుబీ గృహ నిర్మాణ శాఖ మంత్రిగా నియమితులైన కొలుసు పార్థసారథిని శుక్రవారం పెనమలూరు మండలం, తాడిగడప కామినేని ఆసుపత్రి రోడ్డులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందజేశారు. అనంతరం సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రస్తుత పరిస్థితులు, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించి ప్రచార విధివిధానాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి వంటి సమాచార, పౌర సంబంధాల శాఖ పనితీరు ఎంతో కీలకమైందన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి పేద, బడుగు, బలహీన వర్గాల ఆర్థికాభివృద్ధికి అమలుచేసే సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువచేయడంలో వినూత్న విధానాలను అవలంబించాల్సిన అవసరముందన్నారు. ప్రస్తుతం అమలుచేస్తున్న విధానాలతో పాటు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని భిన్న ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడంలో సఫలమైనప్పుడు, వాటిని ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకున్నప్పుడు ముఖ్యమంత్రి ఆలోచనలను ఆచరణలో పెట్టినవారమవుతామని అన్నారు. ఈ దిశగా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో సమన్వయపరచుకొని ముందుకు వెళ్లాలని మంత్రి కొలుసు పార్థసారథి సమాచార శాఖ అధికారులకు సూచించారు. మంత్రిని కలిసిన వారిలో సమాచార, పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు ఎల్.స్వర్ణలత, సంయుక్త సంచాలకులు పి.కిరణ్ కుమార్, టి.కస్తూరిబాయి, చీఫ్ ఇంజనీర్ ఒ.మధుసూధన్‌రావు, ఆర్ఐఈ సీవీ కృష్ణారెడ్డి, డిప్యూటీ డైరెక్టర్లు బి.పూర్ణచంద్రరావు, ఏడీలు జీవీ ప్రసాద్, ఎం.భాస్కర్ నారాయణ, డీఐపీఆర్‌వో యు.సురేంద్రనాథ్, డీపీఆర్‌వో ఎస్‌వీ మోహనరావు, డివిజనల్ పీఆర్‌వో కె.రవి, ప్రచార సహాయకులు వీవీ ప్రసాద్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం మంత్రి పార్థసారథి సెక్రటేరియట్ లో భాద్యతలు స్వీకరించారు.

సామాన్యులకు అందుబాటులో ధరణి పోర్టల్

- రెవెన్యూ ప్రక్షాళనకు చర్యలు
- గత ప్రభుత్వం తెచ్చిన ధరణితో లక్షలాది కుటుంబాలు ఛిన్నాభిన్నం - రెవెన్యూ మంత్రి పొంగులేటి
- మంత్రి పొంగులేటితో సమావేశమైన ధరణి కమిటీ సిద్ధమవుతున్న ధరణి నివేదిక

హైదరాబాద్,జూన్ 14 (వార్తాప్రభ) : గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ వల్ల రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు భూ సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఎన్నో కుటుంబాలు ఛిన్నాభిన్నం అయ్యాయని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత స్వయంగా తాను ఖమ్మం జిల్లాలో క్షేత్ర స్థాయిలో పర్యటించినప్పుడు ప్రతి గ్రామంలో రెండు వందల కుటుంబాలకు పైగా భూ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ సమస్యల నుంచి ఉపశమనం కలిగించడానికి ధరణి పోర్టల్ ను పునర్ వ్యవస్థీకరించి భూ సంబంధిత వ్యవహారాలను అందుకు సంబంధించిన చట్టాలలో మార్పులు తేవాల్సిన అవసరం ఏర్పడిందని ఈ దిశగా ఇప్పటికే అవసరమైన చర్యలు చేపట్టామని వెల్లడించారు. శుక్రవారం డా.బీ.ఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి శ్రీనివాస్ రెడ్డి ధరణి కమిటీ సభ్యులు ఎం. కోదండ రెడ్డి, ఎం.సునిల్ కుమార్, మధుసూదన్ లతో సమావేశమయ్యారు. ఈ సంధర్భంగా మంత్రి గత ప్రభుత్వం ఎంతో హడావిడిగా ఎలాంటి అధ్యయనం చేయకుండా తీసుకువచ్చిన ధరణి పోర్టల్ కారణంగా ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని, ఈ సమస్యలను పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రెవెన్యూ వ్యవస్థ (ధరణి) ప్రక్షాళన చేసేందుకు సత్వర చర్యలు తీసుకుంటున్నామని, ధరణి పోర్టల్ అమలు కారణంగా వచ్చిన సమస్యలను అధ్యయనం చేయడానికి అయిదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశామని, ఈ కమిటీ చేసిన సిఫారసులపై ఈరోజు జరిగిన సమావేశంలో సుధీర్ఘంగా చర్చించామని, ఈ కమిటీ తుది నివేదిక ప్రభుత్వానికి సమర్పించేకంటే ముందు అన్నీ జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ కమిటీ రాష్ట్రంలో భూ సంబంధిత నిపుణులు, అధికారులతో చర్చించడంతో పాటు 18 రాష్ట్రాలలోని ఆర్ ఓ ఆర్ యాక్ట్ ను క్షుణ్ణంగా పరిశీలించింది. భూమి వివాదాల పరిష్కారం కోసం రెవెన్యూ ట్రిబ్యునల్ లను ఏర్పాటు చేయాలని, భూమికి సంబంధించిన ముఖ్యమైన చట్టాలను కలిపి ఒకే చట్టంగా రూపొందిం చాలని కమిటీ సూచించిందని మంత్రి వెల్లడించారు. లోపభూయిష్టమైన 2020 ఆర్ ఓ ఆర్ చట్టాన్ని తద్వారా రూపొందించిన ధరణి పోర్టల్ ను బలోపేతం చేయడంతో పాటు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా అందరికీ సులువుగా అర్థమయ్యే రీతిలో ధరణి పోర్టల్ లో మార్పులు-చేర్పులు చేపట్టబోతున్నామని మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వం పార్ట్-బి లో ఉంచిన భూ సమస్యలను పరిష్కరించడానికి ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, ఈ సమస్యల పరిష్కారానికి మరింత వేగంగా చర్యలు చేపట్టాలని సూచించారు.

5 నెలల్లోనే ప్రజావిశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్

- పార్లమెంట్ ఎన్నికల ఫలితాలే నిదర్శనం
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్ వెల్లడి
- తరుణ్ చుగ్ తో బండి సంజయ్ భేటీ
- రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై చర్చ
- సంజయ్ కు పలువురు ప్రజాప్రతినిధుల అభినందనలు

న్యూఢిల్లీ, జూన్ 14 (వార్తాప్రభ) : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్ ను కలిశారు. కేంద్ర మంత్రిగా బాధ్యతలు తీసుకున్న అనంతరం బండి సంజయ్ తొలిసారిగా తరుణ్ చుగ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంజయ్ కు శుభాకాంక్షలు తెలిపిన తరుణ్ చుగ్ ఆయనతో అరగంటకుపైగా ముచ్చటించారు. కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన బండి సంజయ్ ఆ శాఖకు మంచి పేరు తీసుకురావడంతోపాటు ప్రజలకు మరింత మేలు జరిగేలా పని చేస్తారనే ఆశాభావాన్ని తరుణ్ చుగ్ వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల ఫలితాల అనంతరం రాష్ట్రంలో బీజేపీ పరిస్థితి, పార్టీని మరింత బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన అంశాలపై అరగంటకుపైగా చర్చించారు. తెలంగాణలో 8 పార్లమెంట్ స్థానాలను గెలిచిన బీజేపీ 35 శాతానికిపైగా ఓట్లు సాధించడంపట్ల సంతోషం వ్యక్తం చేసిన తరుణ్ చుగ్ నరేంద్రమోదీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలవల్లే ఇది సాధ్యమైందని అభిప్రాయపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కేవలం ఐదు నెలల్లోనే విశ్వసనీయతను కోల్పోయిందని, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఉన్న నిరాశను ఎన్నికల ఫలితాలు ప్రతిబింబిస్తున్నాయని, అసెంబ్లీ ఎన్నికల్లో అలవికాని హామీలిచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని అమలు చేయకుండా తెలంగాణ ప్రజలకు ద్రోహం చేస్తోందన్నారు. ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్‌పట్ల ప్రజల్లో ఉన్న ఆగ్రహానికి అద్దం పడుతున్నాయన్నారు.

టీడీపీ నూతన రాష్ట్ర అధ్యక్షునిగా పల్లా శ్రీనివాస్ రావు

అమరావతి, జూన్ 14 (వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్ లో కొత్త ప్రభుత్వం కొలువుదీరిన వేళ రాష్ట్ర రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలుగు దేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ నూతన అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాస రావు నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఏపీ టీడీపీ అధ్యక్షుడిగా అచ్చెన్నాయుడు కొనసాగగా.. చంద్రబాబు కేబినెట్లో ఆయనకు మంత్రిగా చోటు దక్కడంతో అచ్చెన్నాయుడు అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. దీంతో ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో గాజువాక నియోజకవర్గం నుండి రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన పల్లా శ్రీనివాసరావుకు చంద్రబాబు ఏపీ టీడీపీ పగ్గాలను అప్పగించారు.

కేన్సర్ స్క్రీనింగ్ ఏపీలో తప్ప దేశంలో మరెక్కడా లేదు

- ఆగస్టు 1 నుంచి గ్రామస్థాయిలో క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రారంభం
- 20 వేల మంది ఫీల్డ్ స్టాఫ్‌కు క్యాన్సర్ స్క్రీనింగ్‌పై శిక్షణ
- జిల్లా స్థాయి టిఓటి కోసం ఇప్పటికే మెడికల్ కాలేజీలు మరియు సెకండరీ హెల్త్ హాస్పిటల్స్‌లో శిక్షణ ప్రారంభం
- ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ వెల్లడి

అమరావతి,జూన్ 14 (వార్తాప్రభ) : గ్రామస్థాయిలో క్యాన్సర్ పరీక్షలు, మానసిక ఆరోగ్య పరీక్షలు ప్రారంభించే తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని, దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఈ తరహా ప్రాజెక్టును లేదని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ వెల్లడించారు. ఆరోగ్య శాఖలో సుశిక్షితులైన సిహెచ్ ఓల విస్తృత నెట్‌వర్క్ తో, తాము ఈ కార్యక్రమానికి రూపకల్పన ఆయన చేస్తున్నామన్నారు. విజయవాడ జీజీహెచ్ పుష్కర్ హాల్‌లో శుక్రవారం జరిగిన ట్రైనీల జిల్లా శిక్షకుల(టిఓటి) సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఆగస్టు 1వ తేదీ నుండి గ్రామ స్థాయిలో ఓరల్, సర్వైకల్ మరియు బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్‌ను ప్రారంభిస్తామన్నారు. దీనికి ముందు ఆరోగ్య శాఖ రాష్ట్ర స్థాయి మరియు జిల్లా స్థాయి శిక్షణను ప్రారంభించిందని ఆయన తెలిపారు. క్షేత్రస్థాయిలో స్క్రీనింగ్‌లో చురుకుగా పాల్గొనే సిహెచ్ ఓలు మరియు ఎఎన్ ఎంలకు అవగాహన కల్పించడం ఈ శిక్షణ యొక్క ప్రధాన లక్ష్యమని ఆయన వివరించారు. మారిన జీవనశైలి, ఆహారపు అలవాట్ల వల్ల క్యాన్సర్ వ్యాధి వేగంగా విస్తరిస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. స్క్రీనింగ్ లో పాల్గొనే సిబ్బంది ఈ మూడు రకాల క్యాన్సర్ కేసులను ముఖ్యంగా సర్వైకల్ మరియు బ్రెస్ట్ క్యాన్సర్ కేసులను నిశితంగా పరిశీలించాల్సి వుంటుందన్నారు. శిక్షణ పొందిన తరువాత సిహెచ్ ఓలు ఇంటింటికి వెళ్లి ఈ క్యాన్సర్‌ల గురించి వారికి వివరిస్తూ స్క్రీనింగ్ చేయాలని , అలాగే క్యాన్సర్ పై వారిలో నెలకొన్న అపోహలు తొలగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఎన్‌సిడి 3.0 సర్వే ఇప్పుడు చాలా ముఖ్యమైనదన్నారు. సమాజంలో మానసిక ఆరోగ్య సమస్యలు కూడా పెరుగుతున్నందున సిహెచ్ఓలు ఈ అంశంపై కూడా ద్రుష్టి సారించాల్సిన అవసరం వుందన్నారు. గ్రామీణులకు సరైన అవగాహన లేనందున మానసిక ఆరోగ్య సమస్యలను గుర్తించడం చాలా పెద్ద పని అని అన్నారు. 29 శాతం బాల్య గర్భాలు రాష్ట్రంలోనే ఉన్నాయనీ, అందువల్లే సర్వైకల్ క్యాన్సర్‌ను పరీక్షించేందుకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలనీ కోరారు. రాష్ట్ర జనాభాలో దాదాపు 30 ఏళ్ల వయస్సున్న మహిళల వంటి వారికి ఈ కేసులపై స్క్రీనింగ్ నిర్వహించేందుకు దృష్టి పెట్టాలని కమీషనర్ సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పిహెచ్‌సిలు), అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ల (యుపిహెచ్‌సిలు) మెడికల్ ఆఫీసర్లు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు (సిహెచ్ఓలు) మరియు అర్బన్ ఎఎన్ఎమ్‌లందరికీ కలిపి దాదాపు 20 వేల మంది క్షేత్ర స్థాయి సిబ్బందికి క్యాన్సర్ స్క్రీనింగ్‌పై వైద్య ఆరోగ్య శాఖ శిక్షణ ఇవ్వడం ప్రారంభించిందన్నారు. మెడికల్ కాలేజీలు మరియు డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ హాస్పిటల్స్‌లో క్యాన్సర్ స్క్రీనింగ్ శిక్షణ కోసం కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని ఆయన వివరించారు. మెరుగైన ఫలితాల కోసం క్యాన్సర్ స్క్రీనింగ్‌పై జిల్లా స్థాయి టిఓటిని పర్యవేక్షించడానికి ఇప్పటికే అన్ని జిల్లాల్లో నోడల్ అధికారులను నియమించామని తెలిపారు.విశాఖపట్నంలోని హోమీ భాభా క్యాన్సర్ హాస్పిటల్ & రీసెర్చ్ సెంటర్ (టిఎంసి) సమన్వయంతో వైద్య ఆరోగ్య శాఖ రాష్ట్రంలోని 21 మెడికల్ కాలేజీలకు చెందిన ప్రివెంటివ్ ఆంకాలజీ టీమ్ స్పెషలిస్ట్‌లందరికీ 3 బ్యాచ్‌లుగా క్యాన్సర్ స్క్రీనింగ్‌పై సెన్సిటైజేషన్ వర్క్‌షాప్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర శిక్షకులు (టిఓటి).ఈ శిక్షణ పొందిన ప్రివెంటివ్ ఆంకాలజీ బృందాలు జిల్లా టిఓటిల (డిఎస్ హెచ్ & డిస్ట్రిక్ట్ ఎన్సిడి సెల్ నుండి స్పెషలిస్ట్ డాక్టర్లు)కి వారి మెడికల్ కాలేజీలలో శిక్షణా కార్యక్రమాలు జూన్ 10 నాటికి పూర్తి చేశామని ఆయన వివరించారు.

రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కోలుసు పార్థసారథి కి అభినందనలు తెలిపిన ఏ .పి.ఏం.పి. ఏ .నాయకులు...

అమరావతి,జూన్ 14 (వార్తాప్రభ) : రాష్ట్ర,గృహ నిర్మాణ ,సమాచార,పౌర సంబధాల శాఖ మంత్రిగా సచివాలయంలోని, ఐదవ బ్లాకు నందు,తన ఛాంబర్ లో భాద్యతలు చేపట్టిన కొలుసు పార్థసారథి. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోషియేషన్ సభ్యులు మంత్రిని దుశ్శాలువాతో, పూలబోకెలతో అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏ.పి.ఏం.పి. ఏ. రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరాం యాదవ్, ప్రధాన కార్యాదర్శి శాఖమూరి మల్లికార్జునరావు, ఉపాధ్యక్షులు సోమేశ్వరరావు, కోశాధికారి మత్తి శ్రీకాంత్,నగర నాయకులు యేమినేని వెంకటరమణ, నగర నాయకులు కోట రాజ, మానేపల్లి మల్లి, కోటేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సారథి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి నూతన ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని అన్నారు.

వార్తాప్రభ - పంచాంగం

శనివారము 15-6-2024

1946 క్రోధి

శ్రీ క్రోధి నామ సంవత్సరం

ఉత్తరాయణం

జ్యేష్ఠ మాసం

శుక్ల పక్షము, గ్రీష్మ ఋతువు

శనివారము, జూన్ 15, 2024

రాహుకాలం - 08:59 నుండి 10:38 వరకు

యమగండం - 13:56 నుండి 15:34 వరకు

అమృత ముడియలు - లేవు

దుర్ముహూర్తం - 05:33 నుండి 07:18 వరకు

తిథి - నవమి 02:33, జూన్ 16 వరకు

నక్షత్రం - ఉత్తర 08:13 వరకు

వార్తాప్రభ - రాశిఫలాలు



జ్యోతిష్యశాస్త్రం ప్రకారం, సిద్ధి యోగం, త్రిగ్రాహి యోగం వల్ల కొన్ని రాశుల వారికి అద్భుత ఫలితాలు రానున్నాయి. ఈ జాబితాలో మీ రాశి కూడా ఉందేమో చూడండి.

మేష రాశి ఫలితాలు.. ఈ రాశి వారిలో ఉద్యోగులు ఉన్నత స్థానాన్ని పొందే అవకాశం ఉంది. మీ పనులు పూర్తి కాకపోవడం వల్ల మీ స్వభావంలో కొంత చికాకు ఉండొచ్చు. కాబట్టి జాగ్రత్తగా ఉండాలి. ఈరోజు తల్లి వైపు నుండి డబ్బు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

వృషభ రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారికి ఈరోజు కుటుంబంలో సంతోషం, శాంతి వాతావరణం నెలకొంటుంది. మీ కుటుంబంలో కొన్ని శుభకార్యాలు జరిగే అవకాశం ఉంది. ఈరోజు మీరు కూడా ఒక వృద్ధుడి నుండి డబ్బు అందుకుంటున్నట్లు అనిపిస్తుంది.

మిథున రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారు ఈరోజు పిల్లల విషయంలో చాలా సంతోషంగా ఉంటారు. ఈరోజు మీ జీవన ప్రమాణం కూడా మెరుగుపడుతుంది. మీ ఆర్థిక స్థితి బలపడుతున్నట్లు కనిపిస్తోంది. అందమైన దుస్తులు ధరించడం పట్ల మీ ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగం, వ్యాపారంలో మీ భాగస్వాములు, సహోద్యోగుల నుండి మీకు పూర్తి మద్దతు లభిస్తుంది.

కర్కాటక రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారు ఈరోజు కొంత దూరం ప్రయాణం చేయాల్సి ఉంటుంది. ఈరోజు మీరు వ్యాపారానికి సంబంధించి బయటకు వెళ్ళాల్సి రావొచ్చు. ఇది మీకు ప్రయోజనం చేకూరుస్తుంది. మీ పిల్లల సంతోషం పెరుగుతుంది.

సింహ రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారు ఈరోజు ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలి.మీరు ఆహారం విషయంలో అప్రమత్తంగా ఉండాలి. మైండ్, ఎయిర్ డిజార్డర్స్ వల్ల జీర్ణ సమస్యలు రావచ్చు, కాబట్టి మీ ఆహారపు అలవాట్లను నియంత్రించుకోండి.

కన్య రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారిలో ఉద్యోగులు ఈరోజు కార్యాలయంలో చాలా కష్టపడాల్సి ఉంటుంది. మీ పనులన్నీ సకాలంలో పూర్తవుతాయి. మీ ఆదాయం పెరుగుతుంది. ఇది మీ ఆర్థిక పరిస్థితిని బలపరుస్తుంది. బోధన-రచన వ్యాపారంలో నిమగ్నమై ఉన్నవారు, వారి ఆదాయం ఈరోజు పెరుగుతుంది.

తులా రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారికి ఈరోజు కష్టాలు పెరిగే అవకాశం ఉంది. ఈ కారణంగా మీ మనస్సు కలత చెందుతుంది. కానీ కుటుంబంలో అంతా సవ్యంగా సాగితే, మీ మనోబలం పెరుగుతుంది. మీకు అన్ని రంగాల్లో అందరి నుంచి పూర్తిగా సపోర్ట్ చేస్తుంది.

వృశ్చిక రాశి ఫలితాలు.. ఈ రాశి వారికి ఈరోజు తమ ప్రియమైన వారి నుండి పూర్తి మద్దతు లభిస్తుంది. మీరు చేసే పనుల్లో అనేక శుభ ఫలితాలొస్తాయి. ఇది మీ మనస్సును సంతోషంగా ఉంచుతుంది. అమ్మవారి ఆశీస్సులు ఈరోజు మీకు ప్రత్యేకంగా ఫలిస్తాయి.

ధనస్సు రాశి వారి ఫలితాలు .. ఈ రాశి వారిలో ఉద్యోగులకు ఈరోజు కార్యాలయంలో పని భారం పెరగొచ్చు. అయితే ఫలితాలు మీకు చాలా అనుకూలంగా ఉంటాయి. అయితే మీరు కష్టపడి పని చేయాల్సి ఉంటుంది. అప్పుడే మీరు సమృద్ధిని చూస్తారు.

మకర రాశి వారి ఫలితాలు .. ఈ రాశి వారికి ఈరోజు మీ అదృష్టం పెరుగుతుంది. మీ సంపద, పని, కీర్తి పెరుగుతాయి. అలాగే ఈరోజు మీ శత్రువులు నాశనం అవుతారు. చివరికి మీరు ప్రతిచోటా విజయాన్ని పొందుతారు. ప్రతి పనిలో ఆశించిన విజయాన్ని పొందుతారు.

కుంభ రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారు ఈరోజు కోపాన్ని అదుపులో పెట్టుకోవాలి. లేకుంటే మీ పనులు చెడిపోయే అవకాశం ఉంది. మీరు జాగ్రత్తగా ఉంటే, పని సమస్య లేకుండా జరుగుతుంది. ఈరోజు మీ జీవిత భాగస్వామితో కొన్ని సైద్ధాంతిక విభేదాలు తలెత్తొచ్చు.

మీన రాశి వారి ఫలితాలు .. ఈ రాశి వారికి ఈరోజు ఆస్తి పరంగా మెరుగైన ఫలితాలొస్తాయి. ఇందులో మీకు అదృష్టం యొక్క పూర్తి మద్దతు లభిస్తుంది. స్నేహితులు, బంధువులు ఈరోజు కుటుంబాన్ని కలవడానికి రావొచ్చు. ఆస్తిలో కొత్త ఆదాయ వనరులు కూడా అభివృద్ధి చెందుతాయి. రాజకీయాల్లో పరిచయాలు పెంచుకోవడం వల్ల ప్రయోజనం ఉంటుంది.

చంద్రన్న పాలనలో రానున్న ఐదేళ్ళ స్వర్ణయుగమే...

● ఐదు సంతకాలతో రాష్ట్ర ప్రజలకు,యువతకు భద్రత, భరోసా ● నియోజకవర్గ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి,మాజీ ఎమ్మెల్యే అనంత లక్ష్మి

కాకినాడ రూరల్,జూన్ 14 (వార్తాప్రభ) : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి ఐదు సంతకాలతో రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు, రైతులకు, వృద్దులు, వితంతువులు, వికలాంగులకు, నిరుపేదలకు భద్రత, భరోసా కల్పించారని కాకినాడ రూరల్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి అన్నారు.మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటాలింగ్ యాక్ట్, పెన్షన్ పెంపు, అన్నా క్యాంటిన్ల పునరుద్ధరణ,స్కిల్ సెన్సస్ ఫైల్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంతకాలు చేసిన నేపథ్యంలో హర్షం వ్యక్తం చేస్తూ వలసపాకల గ్రామంలోని మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి నివాసం లో పార్టీ శ్రేణులు, నియోజక వర్గంలోని ఐదు అంశాలకు సంబంధించి లబ్ధి పొందబోయే లబ్ధిదారులతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కో ఆర్డినేటర్, రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి,మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన వెంటనే ఐదు ముఖ్యమైన ఫైళ్లపై సంతకాలు చేసి రాష్ట్రంలోని అన్ని వర్గాలకు భద్రత, భరోసా కల్పించారన్నారు. ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ మేరకు దాదాపు 16,347 టీచర్ల పోస్టుల భర్తీకై డిఎస్సీని నిర్వహించే ఫైల్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి తొలి సంతకం చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు శ్రీకారం చుట్టారన్నారు. డిఎస్సీ నిర్వహిస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేక పోయిందన్నారు. ప్రజల ఆస్తులకు అభద్రతను కల్పించే విధంగా గత ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేస్తూ ముఖ్యమంత్రి రెండో సంతకాన్ని చేశారన్నారు. దీని వల్ల రాష్ట్రంలోని రైతులు, ప్రజలకు వారి ఆస్తులపై పూర్తి భద్రత, భరోసా కల్పించడం జరిగిందన్నారు. సామాజిక భద్రత పథకం క్రింద వృద్దులకు, వితంతువులకు, వికలాంగులకు ప్రతి నెల ఇచ్చే ఫించనును కూడా రూ.3 వేల నుండి 4 వేలకు పెంచే ఫైల్ పై ముఖ్యమంత్రి మూడో సంతకం చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ మాసం నుండే ఈ పెంపును వర్తింప చేస్తూ ఏప్రిల్, మే , జూన్ మాసాలకు చెందిన రూ.3 వేలను కలుపుకుని జూలై మాసంలో మొత్తం రూ.7 వేలను వృద్ధాప్యపు ఫించనుగా అందజేయనున్నట్లు వారు తెలిపారు. వికలాంగులకు అయితే ప్రస్తుతం ఇచ్చే రూ.3 వేలను రూ.6 వేలకు పెంచడం జరింగిందన్నారు. జూలై 1 నుండి ఇళ్ల వద్దే ఫించన్ల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. నిరుపేదలకు పట్టెడన్నం పెట్టే అన్నా క్యాంటీన్లను పునరుద్ధరిస్తూ ముఖ్యమంత్రి నాలుగో సంతకం చేయడం జరిగిందన్నారు. ఉదయం టిఫిన్ రూ.5/-, మధ్యాహ్న భోజనం రూ.5/- లకు మరియు రాత్రి భోజనం రూ.5/- లకు అందజేయడం జరుగుతుందన్నారు. తమిళనాడు రాష్ట్రంలో గత ప్రభుత్వం అమలు పర్చిన అమ్మ క్యాంటీన్లను నూతనంగా వచ్చిన ప్రభుత్వం కొనసాగిస్తుంటే మన రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లను గత ప్రభుత్వం మూసివేసిందని విమర్శించారు. అదే విధంగా నిరుద్యోగ యువత అభిరుచికి అనుగుణంగా వృత్తి నైపుణ్యంలో శిక్షణ ఇచ్చి వారి ఉద్యోగ, ఉపాధి అవకాశలను మెరుగుపర్చాలనే లక్ష్యంతో స్కిల్ సెన్సస్ పథకాన్ని అమలు పర్చే ఫైల్ పై ముఖ్యమంత్రి ఐదో సంతకం చేసి నిరుద్యోగ యువత భవిష్యత్తుకు భద్రత, భరోసా కల్పించారని ప్రశంసించారు. రాష్ట్ర ప్రజలు తమ పార్టీపై మంచి భరోసాతో పెద్ద ఎత్తున ఓట్లు వేసి మంచి మెజారిటీతో గెలిపించారన్నారు. ప్రజల తమ ప్రభుత్వంపై ఉంచిన విశ్వాసాన్ని ఏమాత్రము ఒమ్ము చేయకుండా మేనిఫెస్టోలో ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చడం జరుగుతుందన్నారు. గత ముఖ్యమంత్రి ఫించనును రూ.2 వేల నుండి రూ. 3 వేలకు పెంచుతామని, పెంచిన రూ.1,000/- లకు సొమ్మును విడతలు వారీగా ఐదు ఏళ్లలో పెంచగా తమ ప్రభుత్వం ఒకే సారి రూ.1,000/- ను పెంచడమే కాకుండా ఏప్రిల్ నుండి అమల్లోకి తేవడం జరిగిందన్నారు.రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయన్నారు.అనంతరం పార్టీ నాయకులు ,కార్యకర్తలు,లబ్ధిదారులకు స్వీట్లు, పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యానవనాల అభివృద్ధికి చర్యలు

● కమిషనర్ జే. వెంకటరావు వెల్లడి

కాకినాడ,జూన్ 14 (వార్తాప్రభ) : ప్రజలకు ఆహ్లాదాన్ని కలిగించే ఉద్యానవనాలను మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే. వెంకటరావు తెలిపారు. శుక్రవారం ఆయన కాకినాడ వివేకానంద పార్కును సందర్శించారు. అక్కడ చేపట్టాల్సిన అభివృద్ధి పనులు కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. పార్కు ఆవరణలోని పచ్చదనాన్ని, వాకింగ్ ట్రాక్, క్రీడా పరికరాలను పరిశీలించారు.వివేకానంద పార్క్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కమిషనర్ ను కలిసి పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పిల్లల కోసం మరిన్ని క్రీడా పరికరాలు ఏర్పాటు, ట్రాక్ అభివృద్ధి సహా సమస్యలను కమిషనర్ కు విన్నవించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటికే కాకినాడ వివేకానంద పార్కులో ఎన్నో సదుపాయాలు కల్పించామన్నారు. వాకర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు మరిన్ని అదనపు వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కాకినాడ నగరంలోని ఇతర ఉద్యానవనాలను కూడా మరింత అభివృద్ధి చేసి సౌకర్యవంతంగా, ఆహ్లాదాన్ని కలిగించేలా తీర్చిదిద్దుతామన్నారు. ఈ సందర్భంగా వివేకానంద పార్క్ పరిసరాల్లోని పింక్ టాయిలెట్లు, ఇతర ప్రాంతాల్లోని స్మార్ట్ పబ్లిక్ టాయిలెట్లను కూడా కమిషనర్ సందర్శించారు. వీటన్నింటినీ పూర్తిస్థాయిలో వినియోగంలో తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. అనంతరం డంపింగ్ యార్డ్ ని కూడా సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్ పి. సత్యకుమారి,స్మార్ట్ సిటీ ఎస్ఈ పి. వెంకటరావు,ఈఈ మాధవి, డిఇ సుబ్బారావు,ఏ ఈ వై. నాగేశ్వరరావు, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీపై తొలి సంతకం హర్షనీయం..

● 16347 ,పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయించటం హర్షనీయం..... ● 1 నుండి 5 తరగతుల వరకు ఒకే యూనిట్ గా పరిగణించాలి.... ● జీవో నెంబర్117 ను పునఃసమీక్షించాలి.....

● డెమోక్రటిక్ పి.ఆర్.టి.యు, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి.శ్రీను.

విజయవాడ,జూన్ 14 (వార్తాప్రభ) : రాష్ట్రం లో కోట్లాది ప్రజల అభీష్టానికి అనుగుణంగా కొలువు తీరిన నూతన ప్రభుత్వానికి డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి.శ్రీను అభినందనలు తెలియజేశారు. మచిలీపట్నం లో డెమొక్రటిక్ పిఆర్టియు కృష్ణ జిల్లా శాఖ కార్యాలయం లో నిర్వహించబడిన జిల్లా కార్యవర్గ సమావేశం మరియు శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి శ్రీను మాట్లాడుతూ మాట్లాడుతూ నూతన ప్రభుత్వము విద్యా రంగానికి ఉన్నత ప్రాధాన్యతనిస్తూమెగా డీఎస్సీ దస్త్రముపై తొలి సంతకం చేసి 16,347 ఉపాధ్యాయ పోస్టుల ను భర్తీ చేయాలని నిర్ణయించడం అభినందనీయమని సత్వరమే డీఎస్సీ ని నిర్వహించడం వల్ల ప్రభుత్వ పాఠశాల లలో బోధన సిబ్బంది కొరత సమస్యను అధిగమించవచ్చన్నారు. జీవో నెంబర్ 117 ను పున సమీక్ష చేయాలని ఒకటి నుండి ఐదు తరగతులను ఒకే యూనిట్ గా పరిగణించి వారికి ప్రాథమిక పాఠశాలలో విద్యాబోధన చేయాలని నూతనంగా ప్రవేశపెట్టిన హై స్కూల్ ప్లస్ టు లలో పూర్తిస్థాయి పీజీటీలను ప్రిన్సిపాల్ పోస్టులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో కృష్ణా జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జీవీఎస్ పెరుమాళ్ళు నున్న రాంబాబు గౌరవాధ్యక్షులు డి సత్యనారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పులిగడ్డ వెంకటేశ్వరరావు మట్టి వెంకటేశ్వరరావు, జి.పోతురాజు రాఘవ శ్రీనివాసరావు బి విజయలక్ష్మి ,కే గౌరీ,పి ఉష, వివిధ మండలాల బాధ్యులు. ఉపాధ్యాయులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

హోం శాఖ మంత్రి అనితకు ఎమ్మెల్యే సత్యప్రభ అభినందనలు

ప్రత్తిపాడు,జూన్ 14 (వార్తాప్రభ) : రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నూతనంగా ఏర్పడిన మంత్రి వర్గంలో హోం శాఖ మంత్రిగా నియమితులైన పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనితను విజయవాడలో వారి స్వగృహంలో కాకినాడ జిల్లాప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కలిసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజాను మంత్రి దుశ్శాలువాతో సత్కరించి ఆమెకు కూడా అభినందనలు తెలిపారు.

చంద్రబాబు పాలనలోనే యువతకు ఉద్యోగ ఉపాధి

● ఐదు సంతకాలు పై 'బాబు'కు అభినందనలు...

● శంఖవరం టిడిపి లో కేరింతలు

శంఖవరం,జూన్ 14 (వార్తాప్రభ) : గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక ప్రక్క రాష్ట్రాలకు వలస వెళ్ళే పరిస్థితి ,ఉండేదని కానీ నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం లో యువత కు పెద్దపీట వేసి పెద్ద ఎత్తున పరిశ్రమలను ,ఐటి కంపెనీలకు రాష్ట్రానికి తీసుకువచ్చి తద్వారాఉపాధి ఉద్యోగ అవకాశాలను కల్పించే దిశగా ప్రణాలికలు సిద్ధం చేశారని శంఖవరం టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్ అన్నారు.మండల కేంద్రమైన శంఖవరం టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్ స్వగృహంలో శుక్రవారం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టిన రెండు రోజులకే ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఐదు హామీలకు సంతకాలు చేసి అమలకు శ్రీకారం చుట్టిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు టిడిపి శ్రేణులు అభినందనలు తెలిపారు. శంఖవరం టిడిపి శ్రేణుల్లో మరింత ఉత్సాహంతో కేరింతల తో సంబరాలు అంబరాన్నింటాయి. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా పీకల లోతుల మునిగిపోయిందని, దాన్ని గాడిలో పెట్టడానికి సమర్థుడు, అనుభవంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే సాధ్యమవుతుందని సురేష్ అన్నారు. రాజకీయాలకు, కులాలు, మతాలు కు అతీతంగా ఎన్డీఏ కూటమి పరిపాలన ఉంటుందని ఆయన అన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న వ్యక్తిగా చంద్రబాబు చరిత్రలో నిలుస్తాడని ఆయన పేర్కొన్నారు. ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ ఉంటుందని, వృద్ధులు ,వితంతువులు, వికలాంగులు ఎవరు అధైర్యపడవద్దు ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వాసు, బి.వరప్రసాద్, టిడిపి దళిత నాయకులు బోట్ల లోవరాజు,కారకటి నాగేశ్వరరావు, బి.తాతాజీ,బి.వీరబ్బాయి, బి. పాపారావు,పులి దుర్గ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా రోటరీ మెగా రక్తదానం

కాకినాడ,జూన్ 14 (వార్తాప్రభ) : రోటరీ ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని రోటరీ బ్లడ్ బ్యాంక్ ఈరోజు మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా ప్రారంభించింది. కాకినాడలోని సూర్యకళా మందిరంలో జరిగిన ఈ కార్యక్రమానికి సమాజం నుండి అత్యుత్సాహపూరిత స్పందన వచ్చింది. పి. కమలాదేవి జిల్లా జడ్జి ఎం. హరినారాయణ జిల్లా జడ్జి నికితా ఆర్. పోరా పోస్కో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి కె.శ్రీదేవి మున్సిపల్ కమిషనర్, కాకినాడ జె.వెంకటరావు ప్రత్యేక ఆహ్వానితులుగా పీడీజీ లక్కరాజు సత్యనారాయణ, డాక్టర్ ఎస్వీఎస్. రావు, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి,రోటరీ గోల్డెన్ జూబ్లీ ప్రెసిడెంట్ లాయర్ రవికృష్ణ మరియు కాకినాడలోని అన్ని రోటరీ క్లబ్‌లచే నిర్వహించబడిన ఈ కార్యక్రమం "రక్తాన్ని ఇవ్వండి, జీవితాన్ని ఇవ్వండి" అనే రోటరీ నినాదంతో మరియు రక్తదానం యొక్క కీలకమైన అవసరాన్ని నొక్కి చెబుతుంది. రోటరీ బ్లడ్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన వాలంటీర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం:డా.అడ్డాల సత్యనారాయణ

కాకినాడ,జూన్ 14 (వార్తాప్రభ) : ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్త దానం చేసినట్లు ఆదిత్య డిగ్రీ, పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా. బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలకు చెందిన 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రోటరీ బ్లడ్ బ్యాంకు కు రక్తదానం చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ సత్య సూపర్ స్పెషాలిటీ అధినేత దంత వైద్య నిపుణులు డా.అడ్డాల సత్యనారాయణ రిబ్బన్ కత్తిరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐడిఎ సి డి హెచ్. కన్వీనర్ డా. అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ "రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన విద్యార్థులను అభినందించారు. ఒక వ్యక్తి రక్తదానం వలన నలుగురి ప్రాణాలు కాపాడవచ్చు అని, అన్నిటికంటే గొప్ప దానం రక్తదానమని అన్నారు. విద్యార్థులు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి అని పిలుపునిచ్చారు.18 సంవత్సరాలు నిండిన యువస్త్రీ,పురుషుల నుండి 65 సం.ల వయో వృద్ధుల వరకు వైద్య పరీక్షల అనంతరం రక్త దానానికి అర్హులు అని అన్నారు. ప్రతి ఒక్కరూ సంవత్సరానికి నాలుగు సార్లు రక్తదానం చేయవచ్చని అన్నారు.ఈ సంవత్సరం ప్రపంచ రక్తదాతల దినోత్సవం 20వ వార్షికోత్సవాన్ని సూచిస్తుందని అందువల్ల, ఈ సంవత్సరం థీమ్ '20 సంవత్సరాల దానం: రక్తదాతలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ రక్తదాన శిబిరానికి గౌరవ అతిథిగా విచ్చేసిన ఆదిత్య డిగ్రీ కళాశాలల సెక్రటరీ డా.నల్లమిల్లి సుగుణా రెడ్డి మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాలలో చదువుతోపాటు సమాజ సేవకు ప్రాధాన్యత ఇస్తామని,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎప్పటికప్పుడు రక్తదానం చేస్తూ ఉంటారని అన్నారు. రక్తదానం చేస్తున్న విద్యార్థులను అభినందించారు. అకడమిక్ డైరెక్టర్ డా.బి ఈ వి ఎల్. నాయుడు మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్-ఎస్ విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో ముందుంటారని, బ్లడ్ బ్యాంకులలో రక్త నిల్వలు తగ్గుతున్న ప్రతిసారి రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ రక్తదానం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యా సంస్థల ఛైర్మన్ డా.నల్లమిల్లి శేషారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డా.ఆర్.రాజేశ్వరి, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ,ఇన్చార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి. తేజేశ్వరరావు, ఎల్ దివాకర రావు, అధ్యాపకులు,బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్స్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ తొలి విడత కౌన్సిలింగ్ లో 35, 591 సీట్లు భర్తీ

● ఆన్‌లైన్ , సెల్ఫ్ రిపోర్టింగ్ కోసం జూన్ 19 వరకు గడువు

● షెడ్యూల్ ప్రకారం ప్రారంభమైన తరగతులు

విజయవాడ,జూన్ 14 (వార్తాప్రభ) : పాలిటెక్నిక్ అడ్మిషన్ల తొలి విడత కౌన్సిలింగ్ లో భాగంగా 35591 మంది విద్యార్థులను వివిధ కళాశాలల కోసం ఎంపిక చేసినట్లు సాంకేతిక విద్యా శాఖ ఇన్ చార్జి కమీషనర్, అడ్మిషన్ల కన్వీనర్ బి నవ్య తెలిపారు. ప్రవేశ పరీక్షలో మొత్తం అభ్యర్థుల సంఖ్య 1,24,430 మంది విద్యార్థులు అర్హత సాధించగా, 41,311 మంది విద్యార్థులు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించారని వివరించారు. సర్టిఫికేట్ వెరిఫికేషన్ తర్వాత 38,348 మంది విద్యార్థులు అర్హత సాధించారని, 36758 మంది విద్యార్థులు ఐచ్చికాలను ఎంపిక చేసుకున్నారని కన్వీనర్ వివరించారు. విద్యార్థులు శుక్రవారం నుండి వారి ఎలాట్ మెంట్ కార్డులను డౌన్ లోడ్ చేసుకోవచ్చన్నారు. ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ కోసం జూన్ 19 వరకు గడువు ఉన్నప్పటికీ, షేడ్యూలు ప్రకారం శుక్రవారమే తరగతులు ప్రారంభించామని విద్యార్థులు త్వరపడాలని సూచించారు. 88 ప్రభుత్వ పాలిటెక్నిక్ లలో కన్వీనర్ కోటా సీట్లు 17,915 ఉండగా 68 శాతం మేర 12180 సీట్లు భర్తీ అయ్యాయన్నారు. 172 ప్రవేటు పాలిటెక్నిక్ లలో 62,313 సీట్లు ఉండగా, 37.5 శాతం మేర 23411 సీట్లు భర్తీ చేసామని కమీషనర్ వివరించారు. మొత్తం 260 కళాశాలల్లో 80, 228 సీట్లు ఉండగా 44.36 శాతం సీట్లు తొలివిడతలో భర్తీ అయ్యాయన్నారు.

కెటిఆర్ మహిళా కళాశాల సెక్రటరీగా పర్వతనేని నిర్మల

గుడివాడ,జూన్ 14 (వార్తాప్రభ) : స్థానిక కెటిఆర్ మహిళా కళాశాల పాలకవర్గ సెక్రటరీ, కరస్పాండెంట్‌గా పర్వతనేని నిర్మల ఏకగ్రీవంగా ఎనికైనట్లు ప్రిన్సిపల్ ఎం. సుష్మ తెలిపారు. శుక్రవారం స్థానిక కెటిఆర్ మహిళ కళాశాలలో పాలకవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పాలకవర్గ సెక్రటరీ, కరస్పాండెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రిన్సిపల్ సుష్మ పేర్కొన్నారు. అమె నియామకం పట్ల కళాశాల పాలకవర్గం, అధ్యాపకులు మరియు సిబ్బంది తదితరులు అభినందలు తెలిపారు.

ఎండిన చెట్టును తొలగించండి సార్లు!!

ఒక చెట్టు విరిగి గోడ కూలింది... మరో చెట్టు విరిగి ప్రాణాలు పోవాలా??

మొర ఆలకించరా సార్లు... ఇదెక్కడి బాగోతం

పెద్దవల్లి/ గోదావరిఖని: జూన్ 14 (వార్తాప్రభ ప్రతినిధి)ఎండిన చెట్టును తొలగించండి సార్లు అని సింగరేణి అధికారులకు మొరపెట్టుకుంటున్నారు బస్టాండ్ కాలనీ వాసులు. గత 15 రోజుల క్రితం ఒక చెట్టు విరిగి ప్రహరీ గోడ కూలినటువంటి నేపథ్యంలో అక్కడే ఆడుకుంటున్నటువంటి పిల్లలకు, ముచ్చట్లు పెడుతున్న మహిళలకు తృటిలో ప్రమాదం తప్పిన విషయం విధితమే. అయితే మరో ఎండిన చెట్టును తొలగించమని ఎన్నిసార్లు మొరపెట్టుకున్న నిమ్మకు నీరెత్తినట్లు అధికారులు వ్యవహరిస్తున్నారని ఆ చెట్టు కూడా విరిగితే ఇక ప్రాణాలు పోయేలా ప్రమాదం జరగాలా అని తీవ్రస్థాయిలో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎస్ టి 2 113 టూ 128 క్వాటర్ల లైను ప్రజలు. రానున్న వర్షాకాలం నేపథ్యంలో గాలులు వీచి చెట్టు విరిగి ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు అని ప్రశ్నిస్తున్నారు. తక్షణమే సింగరేణి అధికారులు స్పందించి ఎండిన చెట్టును తొలగించాలి అని డిమాండ్ చేస్తున్నారు.

శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు ఆహ్వానం

కుత్బుల్లాపూర్ జూన్ 14 (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని, అయోధ్య నగర్ లో,ఈనెల 16, ఆదివారం రోజున నిర్వహించబోయే శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయ ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవములకు, రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ ని శ్రీ విరాట్ విశ్వకర్మ సంఘం వారు ఆహ్వానించారు. ఆహ్వానించిన వారిలో శ్రీ విరాట్ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు బ్రహ్మయ్య చారి, ముఖ్య సలహాదారులు బాలరాజ్ చారి, సలహాదారులు జ్ఞానేశ్వర్, ఉపాధ్యక్షులు వీరేశం చారి, ప్రధాన కార్యదర్శి సుభాష్ చారి,సంఘ సభ్యులు ఆంజనేయ చారి,నారాయణ చారి తదితరులు ఉన్నారు.

మహిళ హత్య

శేరిలింగంపల్లి,జూన్ 14 (వార్తాప్రభ):చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివాహిత మహిళ దారుణ హత్యకు గురైంది. స్థానికంగా ఈ ఘటన సంచలనం సృష్టించింది. స్థానికుల కథనం ప్రకారం%౦% నల్లగండ్ల లక్ష్మి కర్ణాటక సెడెంకు చెందిన విజయలక్ష్మి(32), భర్త , 10 ఏళ్ల కొడుకుతో కలిసి విహార్ ఫేజ్ 1లో నివాసం ఉంటోంది. విజయలక్ష్మి అపర్ణ అపార్టుమెంటులో ఓ ఇంట్లో వంట పనిచేస్తుండగా భర్త కూలీ పని చేస్తుంటాడు. శుక్రవారం మధ్యాహ్నం భరత్ గౌడ్ అలియాస్ శ్రీనివాస్ గౌడ్ ఆటో నడుపుతూనే ఫైనాన్స్ వ్యాపారం చేస్తుంటాడు. ఇటీవల విజయలక్ష్మి తమ్ముడు తీసుకున్న అప్పు విషయంలో గొడవ జరిగినట్లు పోలీస్ స్టేషన్ వరకు వెళ్లినట్లు సమాచారం. అయితే శుక్రవారం మధ్యాహ్నం భరత్ గౌడ్ విజయలక్ష్మి ఇంటికి వెళ్ళి కత్తి తీసుకొని గొంతు కోయగా అక్కడికక్కడే మృతి చెందింది. నిందితుడు పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు. ఘటనా స్థలికి చేరుకున్న క్లూస్ టీం, చందానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

జూలై 7 నుంచి హైదరాబాద్ లో బోనాల్: ధూం ధామ్

హైదరాబాద్: జూన్ 14 (వార్తాప్రభ) నగరంలో జులై 7 నుంచి బోనాలు వేడుకలు జరుగ నున్నాయి. గోల్కొండలోని జగదాంబికా గుడిలో మొదలు కానున్నది. హిందువుల క్యాలండర్ ప్రకారం ఆషాడంలో బోనాలు మొదలవుతాయి. ఈ సందర్భంగా మహంకాళి అమ్మవారికి మొక్కులు చెల్లించడం జరుగుతుంది. భక్తులు అమ్మవారికి నైవేద్యం పెడతారు. అలంకరించిన కుండల్లో సమర్పిస్తారు.హైదరాబాద్ నగరంలో ప్రతి ఏడాది బోనాలు మూడు దశలలో జరుగుతుంది. వాటిని గోల్కొండ బోనాలు, లష్కర్ బోనాలు, ఉజ్జయినీ మహంకాళి బోనాలు అని జరుపుకుంటారు.హైదరాబాద్ లోని హరీబౌలి లో ఉన్న శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి గుడి, లాల్ దర్వాజ సింహవాహిని మహంకాళి గుడిలో బోనాల ఉత్సవాలు ముగుస్తాయి. 150 ఏళ్ల క్రితం కలరా మహమ్మారి రావడంతో తొలిసారి ఈ బోనాలు పండుగ వేడుకలు జరుపుకున్నారని చరిత్ర చెప్తుంది...మహంకాళి అమ్మవారి ఆగ్రహం కారణంగానే నాడు కలరా వ్యాపించిందని ఓ నమ్మకం. అప్పటి నుంచి అమ్మవారికి బోనాలు వేడుకలు జరుపుకుంటు న్నారు హైదరాబాద్ నగర ప్రజలు..

అప్పులు చేసి డీడీలు కట్టిన గొర్రె కాపరుల ఆవేదన దృష్టిలో పెట్టుకుని ఆదుకోండి

రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ కు సమస్యలపై వినతి పత్రం అందించిన గొర్రె మేకల పెంపక వృత్తిదారుల సంఘం

హైదరాబాద్, జూన్ 14 , (వార్త ప్రభ ప్రతినిధి):హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ అధ్యక్షతన రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం రెండు విడత లో గొర్రె కాపరుల సమస్యలపై అప్పులు చేసి డీడీలు కట్టిన గొర్రె కాపరుల ఆవేదనను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరగా తగిన న్యాయం చేయాలని వినతి వత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి రాష్ట్రవ్యాప్తంగా డీడీలు కట్టి ఉన్న గొర్రె కాపల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తి దారుల సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు గజ్జి రమేష్ యాదవ్, వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, భూపాలపల్లి నియోజకవర్గం అధ్యక్షులు మదం కొమురయ్య యాదవ్ మరియు భాషవేనా రాజేందర్ యాదవ్, అప్పం విష్ణు యాదవ్, రమేష్ యాదవ్ మరియు సంఘ నాయకులు పాల్గొన్నారు.

బిజెపిలో చేరిన అల్లంపాటి రంగారెడ్డి

- పార్టీ బలోపేతానికి అందరం కృషి చేయాలి...
- బిజెపి జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి వంశీధర్ రెడ్డి

చేజర్ల జూన్ 14 (వార్తాప్రభ) భారతీయ జనతా పార్టీ నెల్లూరు జిల్లా కేంద్ర కార్యాలయంలో శుక్రవారం చేజర్ల మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గుండాల విజయ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జిల్లా ఉపాధ్యక్షులు బత్తల కృష్ణయ్య రాష్ట్ర కిసాన్ మోర్చా

కార్యవర్గ సభ్యులు కుంకు బాలయ్య నాయుడు జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి బిజెపి సీనియర్ నాయకులు తెల్లబాటి వెంకట రామానాయుడు మండల ప్రధాన కార్యదర్శి కామంచి భద్రయ్య యానాదిరెడ్డి ఆధ్వర్యంలో చేజర్ల మండలం మాముడూరుకు గ్రామానికి చెందిన అల్లంపాటి రంగారెడ్డి భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగినది.బిజెపి జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి వంశీధర్ రెడ్డి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఇటీవల చేజర్ల మండలం దళిత మోర్చా మండల అధ్యక్షులుగా ఎన్నికైన ఎల్లంటి శ్రీనివాసులు అలాగే గొల్లపల్లి బిజెపి దళిత నాయకులు కొమ్మల ప్రసాద్ ఆయనను కలిసి భారతదేశ ప్రధానమంత్రిగా నరేంద్ర దామోదర్ దాస్ మోదీ మూడవసారి వరుసగా ఎన్నికైనందున జిల్లా పార్టీ అధ్యక్షులకు శు భాకాంక్షలు తెలియజేశారు.అనంతరం బిజెపి పార్టీ అధ్యక్షులు వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ విది విధానాలకు కట్టుబడి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు.మండలంలో భారతీయ జనతా పార్టీ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతం చేయాలని కార్యకర్తలకు మండల నాయకులకు సూచించారు. మండలంలో జరిగే ప్రతి ప్రభుత్వ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ నుండి హాజరయ్యి ఈ రాష్ట్ర ప్రజలకు ప్రధానమంత్రి ప్రవేశపెట్టే పథకాలకు సంబంధించిన విషయాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. భారతీయ జనతా పార్టీ మీద ప్రజలకు పూర్తిగా విశ్వాసం ఉందని దానిని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని ప్రజల ముందు ఉంచాలని మండల కమిటీల వారీగా కలిసికట్టుగా ప్రజలకు వివరించాలన్నారు.

జూన్ 15 న ఇందిరా పార్క్ లో జరిగే బీసీ సమావేశం విజయ వంతం చేయండి.

- బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్

హైదరాబాద్, జూన్ 14 , (వార్త ప్రభ ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం, మొయినాబాద్ మండలం, రెడ్డిపల్లి గ్రామంలో బీసీల సమావేశం జరిగింది.బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామ చందర్ యాదవ్ తెలిపారు. ఈ సమావేశానికి బీసీ కుల సంఘ నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని బీసీల సమస్యలపై మాట్లాడుకొని, బీసీ కులగనన తప్పనిసరిగా జరగాలని, అదే జరిగిన తర్వాతనే స్థానిక ఎలక్షన్స్ నిర్వహించాలని ఈనెల 15వ తారీఖున బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద జరగబోయే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కావలి యాదయ్య యాదవ్, రెడ్డిపల్లి షాపురం రామచందర్, షాపూరం అనిల్, కూరెళ్ళ బండ్ల శ్రీనివాస్, ఊరెళ్ళా బండ్ల రాజు, ఊరెళ్ళా బండ్ల యాదయ్య, యాదవ్ బండ్ల శ్రీనివాస్ యాదవ్, జొన్నాడ సుధాకర్ యాదవ్, కావలి గోపాల్ యాదవ్, కావలి శ్రీనివాస్ యాదవ్, కావలి వెంకటేష్ యాదవ్, కావలి లక్ష్మయ్య యాదవ్, మాణిక్యం యాదవ్, శ్రీనివాస్ యాదవ్, భేరి చంద్రశేఖర్ యాదవ్, మరియు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ధరణి దరఖాస్తుల పరిష్కారాన్ని తీసుకోవాల్సిన చర్యలు

సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్

కామారెడ్డి, జూన్ 14. (వార్తాప్రభ) ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక ద్వారా పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారాన్ని తీసుకోవాల్సిన చర్యల పై శుక్రవారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి వివిధ జిల్లాల కలెక్టర్లతో పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించారు. సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన కంటే ముందు మార్చ్ ఒకటి నుంచి మార్చి 15 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 1.38 లక్షల పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించామని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారానికి మరోసారి ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని, తహసిల్దార్ స్థాయిలో రెవెన్యూ డివిజన్ అధికారి స్థాయిలో అదనపు కలెక్టర్ స్థాయిలో కలెక్టర్ స్థాయిలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు.సక్సేషన్ , పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను రికార్డులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులు క్షేత్రస్థాయి విచారణ చేపట్టిన తర్వాత పరిష్కరించాలని అన్నారు.మండలాల వారిగా పెండింగ్ దరఖాస్తులను రివ్యూ చేసుకోవాలని, అధికంగా పెండింగ్ ఉన్న మండలాలకు అవసరమైన అదనపు సిబ్బంది కేటాయించాలని ఆయన సూచించారు. ధరణి వెబ్ సైట్ సంబంధించి జి.ఎల్.ఎం, టి.ఎం 33 దరఖాస్తులలో డిజిటల్ సంతకాల ప్రక్రియ మార్పులు చేస్తున్నామని, కొన్ని సమస్యలు తహసిల్దార్ స్థాయిలో మరికొన్ని7 సమస్యలు రెవెన్యూ డివిజన్ అధికారి మరికొన్ని సమస్యలు కలెక్టర్ స్థాయిలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం లో వచ్చే భూ సంబంధిత సమస్యలను సైతం కలెక్టర్లకు బదిలీ చేయడం జరుగుతుందని వీటిని అత్యంత ప్రాధాన్యతతో సత్వర పరిష్కారం జరిగేలా చూడాలని సిసిఎల్ఏ కమిషనర్ పేర్కొన్నారు. ప్రతి మండలంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటుకు అనువైన భవనం లేదా భూమి కేటాయించి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళిక బద్ధంగా పరిష్కరించాలని, సీ.సీ.ఎల్.ఏ కమిషనర్ సూచనల ప్రకారం వీలైనంత త్వరగా పెండెన్సీ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

డివిజన్ అధ్యక్షుని ఎన్నిక!!

పెద్దవల్లి/ గోదావరిఖని: జూన్ 14 (వార్తాప్రభ ప్రతినిధి)రామగుండం నగర పాలక సంస్థ 11వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మద్దెల రాజేష్ ఎన్నిక అయ్యారు. ఈ మేరకు ఉత్తరువు పత్రాలను రామగుండం నగర అధ్యక్షుడు బొంతల రాజేష్ చేతుల మీదుగా అందుకున్నారు రాజేష్. పూర్తి సహకారం అందించి పదవి బాధ్యతలు అందజేసిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, టిపిసిసి సెక్రెటరీ పెద్దల్లి ప్రకాష్ లకు కృతజ్ఞతలు తెలిపారు నయా లీడర్.

లాయర్లకు శిక్షణ తరగతులు!!

- వాల్ పోస్టర్ రిలీజ్ చేసిన జూనియర్ సివిల్ జడ్జి

పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 14 (వార్తాప్రభ ప్రతినిధి) లాయర్లకు ఆలిండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 15,16వ తేదీలో హైదరాబాదులో ఉచితంగా వృత్తి శిక్షణ తరగతులు ఇవ్వనున్నట్లు ఈ మేరకు సంబంధిత వాల్ పోస్టర్ గోదావరిఖని సివిల్ జడ్జి విడుదల చేశారు. సదా అవకాశాన్ని లాయర్లు వినియోగించుకుని నైపుణ్యం మెరుగుపరచుకోవాలి అని సూచించారు జడ్జి. కార్యక్రమంలో యూనియన్ నాయకులు శైలజ, ప్రకాష్, ప్రదీప్, మురళి, భాను, కృష్ణ, రేష్మ, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ జై దుర్గ నవదుర్గ అమ్మవారిని దర్శించుకున్న ఎమెల్సీ, శంభీపూర్ రాజు

జగద్గిరిగుట్ట జూన్ 14 (వార్తాప్రభ) : జగద్గిరిగుట్ట సీసలబస్తి లోని శ్రీ జైదుర్గ నవదుర్గ ఆలయ మొదటి వార్షికోత్సవ వేడుకలకు శుక్రవారం ఎమెల్సీ, శంభీపూర్ రాజు ముఖ్య అతిథి హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, బౌరంపేట్ పాక్స్ చైర్మన్ ఏం. బాల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బిజెపి నేత హర్షణపల్లి సూర్యరావు జన్మదిన వేడుకలు.

కూకట్ పల్లి, జూన్ 14 (వార్తాప్రభ):తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు హర్షణపల్లి సూర్యారావు 67'వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది, కూకట్ పల్లి పార్టీ కార్యాలయంలో నిర్వహించినటువంటి జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు నాయినేని సూర్యప్రకాష్ రావు మరియు కూకట్ పల్లి అసెంబ్లీ ఇన్చార్జి మాధవరం కాంతారావు పాల్గొన్నారు, మృదు స్వభావి, స్నేహశీలి అన్నా అంటే నేనున్నానని పలికేటువంటి ఆపద్బాంధవుడు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హర్షణపల్లి సూర్యారావు జన్మదిన సందర్భంగా కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు అనంత నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి జన్మదిన వేడుకల్లో సూర్య రావు పాల్గొని కేక్ కట్ చేసి తన యొక్క 67'వ జన్మదినాన్ని కార్యకర్తలు మధ్యన జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు, అదేవిధంగా కేంద్రంలో నరేంద్ర మోడీ నేతృత్వంలో మూడవసారి ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఇంక సంతోషంగా ఉందని తెలియజేస్తూ, ఎన్నో ఏండ్లుగా క్రమశిక్షణతో భారతీయ జనతా పార్టీలో కొనసాగుతూ పార్టీ యొక్క సిద్ధాంతాలకు కట్టుబడి ఈరోజు అనేక విజయాలను సొంతం చేసుకున్నటువంటి సందర్భంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తల అయినందుకు సంతోషంగా ఉందని అర్షనపల్లి సూర్యారావు తెలియజేశారు, అలాగే జన్మదిన వేడుకలకు విచ్చేసినటువంటి ప్రముఖులందరూ కూడా సూర్యారావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు యాంజల పద్మయ, వెంకటస్వామి, సిహెచ్ సూర్యారావు, షేక్ షాజహాన్, రాష్ట్ర ఓబీసీ మోర్చ నాయకులు శ్రీనివాస్ గౌడ్ డివిజన్ నాయకులు భూపాల్ రెడ్డి ,నర్సింగ్, ఈరంటీ సాయికుమార్, భాస్కర్ రెడ్డి, రాజ్ రెడ్డి, శంకర్ చౌదరి,శంకర్ రెడ్డి , కృష్ణప్రియ, దిలీప్ కుమార్, బాల కుమార్, సాయి, బాలరాజు , ఇమ్రాన్,సాయి,నవీన్,తదితరులు పాల్గొన్నారు.

ఎడిటోరియల్

ఢిల్లీలో జగన్ అనుసరించే వ్యూహం ఇదే!?

ఏపీలో ఎన్నికల ఫలితాల అనంతరం భారీ ఓటమి చవి చూసిన వైసీపీ నేతలు ఇప్పుడిప్పుడే కోరుకుంటున్నారని అంటున్నారు. ఈ క్రమంలో ఎన్నికల ఫలితాలపై తీవ్ర విషాదంగా స్పందించిన జగన్ సైతం తేరుకుని.. వరుస సమీక్షని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో జగన్ వరుసగా భేటీలు నిర్వహించారు.ఈ సమయంలో లోక్ సభ, రాజ్యసభ ఎంపీలతో జగన్ భేటీ కానున్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించనున్నారని తెలుస్తుంది. వాస్తవానికి ఏపీ అసెంబ్లీలో వైసీపీకి బలం లేకపోయినప్పటికీ... శాసనమండలిలో భారీ మెజారిటీ ఉన్న సంగతి తెలిసిందే. ఆ అవకాశాన్ని కచ్చితంగా సద్వినియోగం చేసుకోవాలని జగన్ భావిస్తున్నారు. ఇదే సమయంలో ప్రలోభాలకు లొంగొద్దని సూచిస్తున్నారు.అదేవిధంగా రాజ్యసభలో టీడీపీకి ఒక్క ఎంపీకూడా లేని పరిస్థితి. వైసీపీ మాత్రం 11 ఎంపీలతో బలమైన పార్టీగా రాజ్యసభలో ఉంది. మరోపక్క లోక్ సభ లోనూ 4గురు ఎంపీలను ఆ పార్టీ కలిగి ఉంది. మొత్తంగా పార్లమెంట్ ఉభయ సభల్లోనూ వైసీపీ 15 మంది ఎంపీలను కలిగి ఉంది. కాగా.. టీడీపీ లోక్ సభలో మాత్రమే 16 మంది ఎంపీల మెజారిటీ కలిగి ఉన్న సంగతి తెలిసిందే.ఈ నేపథ్యంలో ఇప్పటికే ఈ బలంపై ఆ పార్టీ కీలక నేత విజయసాయి రెడ్డి క్లారిటీ ఇచ్చారు. విధానాల వారిగా కేంద్రంలో బీజేపీకి తమ మద్దతు ఉంటుందని అన్నారు. ఈ క్రమంలో కేంద్రంలో నెంబర్ గేం చాలా కీలకంగా మారిన నేపథ్యంలో... బీజేపీతో ఉన్నంతలో సఖ్యతగానే ముందుకు పోవాలని జగన్ భావిస్తున్నారని అంటున్నారు. 2019-24 మధ్యకాలంలో బీజేపీకి మద్దతుగా నిలిచిన విషయాన్ని గుర్తుచేస్తున్నారని తెలుస్తుంది!ఆ సమయంలో వారితో ఉన్న అనుబంధం మేరకు.. బీజేపీ నాయకత్వంపై జగన్ కు పూర్తి అవగాహన ఉందని అంటున్నారు. పైగా జగన్ పై మోడీకి పాజిటివ్ అభిప్రాయం ఉందని.. ఈ నేపథ్యంలో కేంద్రంలో బీజేపీతో సమయానుకూలంగా వ్యవహరించాలని జగన్ భావిస్తున్నారని అంటున్నారు. ఇదే విషయాన్ని తన పార్టీ లోక్ సభ, రాజ్యసభ ఎంపీలతో జగన్ చర్చించనున్నారని సమాచారం!దీంతో... ఏపీలో టీడీపీ బలంగా ఉన్నప్పటికీ, ఎన్డీయే కూటమిలో కీలకంగా ఉన్నప్పటికీ.. వైసీపీకి బీజేపీతో వచ్చే నష్టం కానీ, ఇబ్బందులు కానీ ఉండకపోవచ్చని అంటున్నారు పరిశీలకులు. మరి జగన్ వ్యూహాలు ఇంకెలా ఉండబోతున్నాయి.. జగన్ విషయంలో మోడీ ఆలోచనలు ఎలా ఉండనున్నాయనేది వేచి చూడాలి!

సీఎం చంద్రబాబు నాయుడుకి పాలాభిషేకం

గోనెగండ్ల.జూన్ 14.(వార్తా ప్రభ ప్రతినిధి) :శుక్రవారం నాడు మండల కేంద్రమైన గోనెగండ్లలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మెగా డీఎస్సీ పై తొలి సంతకం చేసిన సందర్భంగా గోనెగండ్లలో నిరుద్యోగులు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నిరుద్యోగులు మాట్లాడుతూ నిరుద్యోగులను గత ఐదు సంవత్సరాలలో వైసీపీ ప్రభుత్వం దగా చేసిందని, 2024 సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వానికి నిరుద్యోగులు గట్టి బుద్ధి చెప్పినట్లు తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సిఎం చంద్రబాబు నాయుడు మెగా డీఎస్సీపై తొలి సంతకం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు నజీర్ సాహెబ్,తిరువతయ్య నాయుడు,ఎన్.వి.రామాంజనేయులు,అడ్వకేట్ చంద్ర శేఖర్,వెంకటేశ్వర్లు, ఎన్.వి.బాబూ నాయుడు,బేతాళ బడేసాబ్, రంగస్వామి నాయుడు,బొగ్గు రమేష్ నాయుడు, ఎన్.వి.బాలు, లక్ష్మీకాంత్,నిరుద్యోగులు పాల్గొన్నారు.

సాటిలేని అమ్మ మేటి

అమ్మ ప్రేమ నీడలో
హాయి ఎంతో ఉన్నది
ఆమె మాట మేడలో
మిగుల భద్రత ఉన్నది
తల్లి చేయు సేవలో
త్యాగమెంతో ఉన్నది
ఆమెకున్న మనసులో
ఆకాశమే చిన్నది
అమ్మ ఉన్న చోటులో
లోటు ఎక్కడున్నది?
ఆమె లేని ఇంటిలో
వెలుగు ఎక్కడున్నది?
అమ్మకున్న స్థానమే
మహోన్నతం సృష్టిలో
ఆమె చూపు మార్గమే
దేదీప్యం బ్రతుకులో
అమ్మను మించిన వేల్పు
అవనిలోన ఎక్కడ?
హృదయమే పూలపాన్పు
కుటుంబాన మేలుకొల్పు

-గద్వాల సోమన్న
9966414580

బెజవాడ కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్న రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్

విజయవాడ పశ్చిమ జూన్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రి పై శుక్రవారం శ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శనార్థం ఆలయమునకు విచ్చేసిన రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్ కి ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు.వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, ఆలయ ఈ ఓ కే ఎస్ రామారావు శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు.శ్రీ అమ్మవారి దర్శనానంతరం వీరికి వేదపండితులు, అర్చకులు వేదాశీర్వచనం చేయగా, ఈవో శ్రీ అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రములు, చిత్రపటం అందజేశారు ...

భవానిపురం రైతు బజారులో నారా వారి పట్టాభిషేకం వేడుకలు

ఎన్డీయే కూటమి ప్రభుత్వ మంత్రులు ప్రమాణ స్వీకారం సందర్భంగా 101 కొబ్బరికాయలు కొట్టిన తెలుగు మహిళలు

విజయవాడ పశ్చిమ జూన్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)భవానిపురం42వ డివిజన్ పరిధిలోని రైతు బజార్ లో వర్తకుల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ విజనరీ లీడర్ నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణ స్ఫూర్తి ప్రధాత నారా చంద్రబాబు నాయుడు పట్టాభిషేకం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆరు కోట్ల ఆంధ్రుల మనోభీష్ట అమరావతి రూపశిల్పికర్త ప్రజల చేత మరలా 4వ సారి ముఖ్యమంత్రిగా ఎన్నుకోబడిన

గౌరవ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం మరియు జన సైనికుడు నిరంతర శ్రమజీవి కొణిదెల పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం సందర్భంగా భవానిపురం రైతు బజార్ వర్తకులు, మహిళలు మరికొంతమంది వ్యాపార నిర్వాహకుల ఆధ్వర్యంలో రైతు బజార్లో ఏర్పాటు చేయబడిన అమ్మవారు మరియు శివుని విగ్రహాల వద్ద గుండపు అయ్యప్ప, మణి దంపతులు మరియు తెలుగుదేశం పార్టీ 42వ డివిజన్ ఉపాధ్యక్షులు కేసన రమేష్ గౌడ్,బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోరిగొర్ల వెంకట్రావు యాదవ్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి 101 కొబ్బరికాయలు మొక్కు గా చెల్లించి, కేక్ కటింగ్ నిర్వహించి స్వీట్స్ పంచడం జరిగింది. అనంతరం ఆనందోత్సవంతో బాణాసంచా కాల్చి రైతు బజార్ అంతా పసుపు మయంగా తయారుచేసి కేరింతలతో సంబరాలు జరుపుకొన్నారు.ఈ కార్యక్రమానికి 42వ డివిజన్ సీనియర్ నాయకులు ముదిగొండ శివ ముఖ్య అతిథిగా పాల్గొని ఆనాడు నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో స్థాపించిన రైతు బజార్లు అన్నిటికీ మంచి రోజులు వచ్చాయని గడచిన 5 సంవత్సరాల కాలంలో రైతులకు పూర్తిస్థాయిలో అన్యాయం జరిగిందని రైతు బజార్లో అనేక లోపాలు కనిపించాయని నేటితో అటువంటి దుష్ట పాలన పోయి చంద్రన్న పాలన రావడం వారందరికీ మంచి రోజులుగా భావించాలని రాష్ట్రవ్యాప్తంగా రైతులందరికీ మంచి రోజులు వస్తాయన్నారు. కష్టాన్ని నమ్ముకుని జీవించే రైతన్నకు 365 రోజులు కష్టపడి పని చేసే రైతులకు ఎల్లప్పుడూ తెలుగుదేశం పార్టీ జెండా అండగా ఉంటుందని వారు తెలిపారు. కూటమి ద్వారా ఏర్పడిన ఈ ప్రభుత్వం పశ్చిమ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా యలమంచిలి సత్యనారాయణ చౌదరి ని అలాగే ఎన్టీఆర్ జిల్లా పార్లమెంట్ అభ్యర్థి కేశినేనిశివనాథ్ చిన్ని ని ఎన్నుకోవడం వల్ల ప్రతి ఒక్క పేద కుటుంబానికి నిరుద్యోగ కుటుంబానికి మహిళలకు,విద్యార్థులకు రైతులకు అన్ని రంగాల వారికి సమన్యాయం జరిగే విధంగా ఈ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు బజార్ వర్తకులు,దూది బ్రహ్మయ్య యాదవ్, శ్రీరామ్, వెంకటేష్ యాదవ్ శిలం శ్రీనివాసరెడ్డి, కన్నారావు, నరసింహారావు, సత్యనారాయణ, సురేష్, రమణ, వెంకటేశ్వరరావు నాగరాజు, అరుణ, స్వప్న, మణి కుమారి, సత్యవేణి ఇతర వర్తకులు అభిమానులు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ఎన్డీయే కూటమి గెలుపు కోరుతూ శ్రీ కనకదుర్గమ్మ కి మొక్కిన మొక్కు తీర్చుకొన్న 42వ డివిజన్ తెదేపా నాయకులు

విజయవాడ పశ్చిమ జూన్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)తెలుగుదేశం పార్టీ నాయకులు శివాజీ ముదిరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కమిటీ సభ్యుడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఇనగంటి గజపతి రావు నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత అమ్మ కనకదుర్గమ్మ తల్లికి మొక్కు 101 కొబ్బరికాయ కొడతానని మొక్కుకొన్నారు. శుక్రవారం అమ్మవారికి మొక్కుతీర్చుకోవటం జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు శివాజీ ముదిరాజు, డివిజన్ ప్రధాన కార్యదర్శి పెద్ది సతీష్, జిల్లా మైనార్టీ నాయకులు రెహమాన్, విజయవాడ పశ్చిమ నియోజకవర్గం టి ఎన్ టి యు సి అధ్యక్షులు హనుమంతరావు, డివిజన్ కమిటీ సభ్యులు కేశన రమేష్ గౌడ్, బోరి గొర్ల వెంకట్రావు, సుబ్రహ్మణ్యం , బొల్లు అనుదీప్, రామ్ శెట్టి శివ, సల్మాన్, తదితరులు పాల్గొన్నారు.

రహదారి ప్రమాదంలో ఆరుగురు మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి కొల్లు రవీంద్ర!!!

మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన మంత్రి, కలెక్టర్, ఎస్పీ

మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 5 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించిన మంత్రి

మచిలీపట్నం జూన్ 14,(వార్త ప్రభ ప్రతినిధి):కృష్ణాజిల్లా కృత్తివెన్ను మండలం సీతనపల్లి గ్రామం వద్ద 216 జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున వాహనాలు ఢీకొని జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతి చెందడం పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. మృతులలో ఒక్కొక్కరికి 5 లక్షల చొప్పున ఎక్స్గ్రేషియా ప్రకటించారు.మంత్రి శుక్రవారం మచిలీపట్నంలో ప్రభుత్వ సార్వజన ఆసుపత్రిలో మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను పరామర్శించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రభుత్వపరంగా అన్ని విధాల ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఎక్స్గ్రేషియా త్వరగా అందించాలని, ఈ మేరకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్కు సూచించారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి ఆసుపత్రి సందర్శించి క్షతగాత్రులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితి, అందిస్తున్న వైద్య చికిత్స గురించి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు.మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి, అవసరమైన వైద్య ప్రక్రియ అవలంబించి, మృతదేహాలను మహాప్రస్థానం వాహనాల్లో వారి స్వగృహాలకు తరలించుటకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.మృతుల పోస్టుమార్టం ధ్రువీకరణ, మరణ ధ్రువపత్రాలు సత్వరమే జారీ చేయాలని,మృతుల కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకునేందుకు వారికి గల అర్హత మేరకు ప్రభుత్వ భీమా పథకాల క్రింద భీమా మొత్తం త్వరగా అందేలా అన్ని చర్యలు తీసుకోవాలని డిఆర్డిఏ, డిపిఓ, డి ఆర్ డి ఏ సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ ప్రమాదం జరిగిన తీరు, ఘటనా స్థలంలో పరిస్థితులు మంత్రికి, కలెక్టర్కు వివరించారు. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి, క్షతగాత్రుల కుటుంబాలకు సమాచారం పంపామని, శాఖా పరంగా తీసుకోవాల్సిన అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఆసుపత్రి సూపర్నెంట్ డాక్టర్ జి. ఎస్. రమేష్ కుమార్, బందరు ఆర్డిఓ ఎం. వాణి, బందరు డి.ఎస్.పి, మాజీ పార్లమెంటు సభ్యులు కె .నారాయణరావు, స్థానిక నాయకులు తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

కొల్లు రవీంద్రకు గనులు, భూగర్భ, ఎక్సైజ్ శాఖలు!!!

- గతంలో ఎక్సైజ్ శాఖ మంత్రిగా వ్యవహరించిన కొల్లు!!

మచిలీపట్నం జూన్ 14 , (వార్త ప్రభ ప్రతినిధి):మచిలీపట్నం కృష్ణాజిల్లా నుండి రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం దక్కించుకున్న కొల్లు రవీంద్ర, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక శాఖలను కేటాయిస్తూ శుక్రవారం మధ్యాహ్నం ఉత్తర్వులు జారీ చేశారు. గనులు, భూగర్భజల శాఖతో పాటు ఎక్సైజ్ శాఖను రవీంద్రకు కేటాయించగా ఆయన గతంలో ఎక్సైజ్, బీసీ సంక్షేమ, క్రీడలు, న్యాయ శాఖతోపాటు మొత్తం ఆరు శాఖలకు మంత్రిగా వ్యవహరించారు. గతంలో నిర్వర్తించిన ఎక్సైజ్ శాఖను మళ్లీ రవీంద్రకు అప్పగించడం విశేషం.

శ్రీ కనకదుర్గమ్మ వారికి దర్శించుకున్న మంత్రి శ్రీమతి ఎస్ సవిత

విజయవాడ పశ్చిమ జూన్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రిపై శుక్రవారం శ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శనార్థం ఆలయమునకు కుటుంబసభ్యులతో కలసి విచ్చేసిన రాష్ట్ర మంత్రి శ్రీమతి ఎస్.సవిత కి ఆలయ అధికారులు సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు.వీరికి ఆలయ అధికారులు మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు.శ్రీ అమ్మవారి దర్శనానంతరం వీరికి వేదపండితులు, అర్చకులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ అధికారులుశ్రీ అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రములు, చిత్రపటం అందజేశారు

బెజవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

విజయవాడ పశ్చిమ జూన్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రి పై శుక్రవారంశ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శనార్థం ఆలయమునకు కుటుంబసభ్యులతో కలసి విచ్చేసిన రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కిఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ ఓ కే ఎస్ రామారావు శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు.శ్రీ అమ్మవారి దర్శనానంతరం వీరికి వేదపండితులు, అర్చకులు వేదాశీర్వచనం చేయగా, ఈవో శ్రీ అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రములు, చిత్రపటం అందజేశారు ...

అత్యంత వైభవంగా శ్రీ విజయ దుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో చతుర్థ వార్షిక బ్రహ్మోత్సవాలు

విజయవాడ పశ్చిమ జూన్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 46 వ డివిజనులో కొండ ప్రాంతంలో ఉన్న శ్రీ విజయదుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానం లో శుక్రవారం చతుర్థ వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమైయ్యాయి.ఈ సందర్భంగా భక్తులు ఈరోజు ఉదయం గణవతి పూజ పుణ్యాహవాచనం పంచగవ్యప్రాసన అఖండ దీపారాధన అంకురారోపణ ప్రధాన కలశ స్థాపన ప్రధాన దేవతామూర్తులకు అనుష్టానములు పారాయణ హోమము బలిహరణ మరియు శాంతి కళ్యాణము వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు చింతలపాటి సుబ్రహ్మణ్యం, చింతలపాటి పవన్ కుమార్ లు భక్తులతో ప్రత్యేక పూజలు చేయించారు. వందలాది మంది భక్తులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. వారందరికీ ఆలయం తరుపున తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

రాష్ట్ర మంత్రి కింజరపు అచ్చం నాయుడు ని మర్యాద పూర్వకంగా కలిసిన ఏ పి పిటిడి బి సి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

విజయవాడ పశ్చిమ జూన్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి) తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజారపు. అచ్చం నాయుడు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వారిని ఏపీ పిటిడి బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున రాష్ట్ర అధ్యక్షులు ఎస్పీ శేషగిరిరావు, అసోసియేషన్ సలహాదారులు మమ్ముల తిరుపతిరావు,రెడ్డి, శంకర్ లు కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపి శాలువా తో సత్కరించారు.

డిడిటి మందు పిచికారి

గోనెగండ్ల.జూన్ 14.(వార్తాప్రభ ప్రతినిధి) :శుక్రవారం నాడు గోనెగండ్ల మండల పరిధిలోని కస్తూరిబా గాంధీ స్కూల్, ఏపీ మోడల్ స్కూల్ హాస్టల్స్ నందు దోమల నివారణ కోసం డిడిటి మందును పై అధికారుల ఆదేశాల మేరకు ముందు జాగ్రత్త చర్యగా పిచికారి చేయడం జరిగింది.వర్షాకాలంలో దోమల బెడద ఎక్కువ ఉంటుందని , ఈ కాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి సాయిబాబా, ఎంపిహెచ్ఈఓ హనుమంతు, ఎంపిహెచ్ఎస్ పరమేష్, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బివి సహకారంతో గోనెగండ్ల ప్రజలకు త్రాగునీరు సరఫరా

గోనెగండ్ల.జూన్14.(వార్తాప్రభ ప్రతినిధి) : త్రాగునీటి అవసరాలకొరకు శుక్రవారం నాడు మండల కేంద్రమైన గోనెగండ్లలోని ప్రాజెక్టు మునక భూములలో గల రెండు నీటి బోర్లలో ఒకదానిని ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి ఆదేశానుసారం గోనెగండ్ల మేజర్ పంచాయితీ సర్పంచ్ పూజారి హైమావతి ఆమె భర్త పూజారిచంద్రశేఖర్ లు వినియోగంలోకి తెచ్చారు.దాదాపు రెండున్నర ఇంచుల నీటిని మండల టిడిపి నాయకులు మండల కన్వీనర్ నజీర్ సాబ్, ఎన్వి రామాంజినేయులు, తిరుపతయ్య నాయుడు, బేతాల బడేసాబ్, శ్రీధర్ నాయుడుల ఆధ్వర్యంలో ఎస్ ఎస్ ట్యాంకులోకి నీటిని వదిలి గ్రామంలోకి త్రాగునీటికై కుళాయిల ద్వారా సరఫరా చేసేలా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పూజారి చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు త్రాగునీటికై చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, త్రాగునీటి సమస్యలు పరిష్కరించడానికి ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర్ రెడ్డి గారి సహకారంతో గ్రామంలో ఎటువంటి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా తమ వంతు ప్రయత్నం చేస్తామని ఆయన తెలిపారు.గత మూడు సంవత్సరాలుగా గెలిచినప్పటి నుంచి ఈ రెండు బోర్లను వినియోగంలోకి తీసుకురావడానికి చాలా ప్రయత్నం చేశానని కానీ కొన్ని రాజకీయ కారణాలవల్ల వీలు కాలేదని, ఇప్పుడు అన్ని అడ్డంకులు తొలగి ఈ నీటిని వినియోగంలోకి తీసుకురావడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బాబు నాయుడు,నల్లారెడ్డి,హనుమంతు, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

బిజెపి జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డికి శుభాకాంక్షలు

◆ ఎ.పి.ఎం.పి.ఎ జిల్లా అధ్యక్షుడు మన్నేపల్లి సురేష్

నెల్లూరు జూన్ 14 (వార్తాప్రభ) భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర దామోదర్ దాస్ మోదీ మూడవసారి ప్రధానమంత్రిగా వరుసగా ఎన్నికైన సందర్భంగా భారతీయ జనతా పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు అయిన శీపారెడ్డి వంశీధర్ రెడ్డిని నెల్లూరు జిల్లా కేంద్ర బిజెపి కార్యాలయం లో శుక్రవారం మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ ఎ.పి.ఎం.పి.ఎ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు మన్నేపల్లి సురేష్ ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజే యడమైనది.జర్నలిస్టుల సమస్యలను గత ప్రభుత్వం విస్మరించిందని ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం జర్నలిస్టుల పక్షాన నిలబడి త్వరితగతిన జర్నలిస్టులకు అందాల్సిన ఇళ్ల స్థలాలు అక్రిడేషన్లు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో ఫీజు రాయితీలు గురించి పలు అంశాల పైన వారితో చర్చించి జర్నలిస్టులకు సముచిత న్యాయం చేయాలని ఆ దిశగా ప్రభుత్వానికి నెల్లూరు జిల్లా భారతీయ జనతా పార్టీ తరపున ప్రభుత్వానికి తెలియజేయాలని వారిని కోరడం జరిగిందని ఆంధ్ర ప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి సురేష్ తెలిపారు.

మిస్సింగ్ కేసులో విషాదాంతం.

బాలిక అనుమానాస్పద మృతి

శేరిలింగంపల్లి,జూన్ 14 (వార్తాప్రభ): మియాపూర్ నడిగడ్డ తాండలో బాలిక మిస్సింగ్ కేసు విషాదాంతమైంది.ఈ ఘటన మియాపూర్ పోలిస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. సీఐ దుర్గా రామ లింగ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.మహబూబాబాద్ జిల్లా మర్రి పెడా మండల్ లక్ష్మ తండాకు చెందిన బాణోత్ నరేష్ శారద దంపతులకు ఒక కుమారుడు , కూతురు వసంత(13) ఉన్నారు.గత 20 రోజుల కిందట స్వగ్రామం నుండి నగరానికి వచ్చి మియాపూర్ నడిగడ్డ తండాలో ఉంటూ జిప్టాలో పనిచేస్తున్నాడు. వసంత 7 వతరగతి చదువుతుంది.ఈ క్రమంలో ఈ నెల 7 వతేదిన ఉదయం సమయంలో తండ్రి నరేష్,శారద చదువుకోమని చెప్పి మందలించి వనులకు

వెళ్లారు.రాత్రి 9 గంటలకు ఇంటికి వచ్చి చూడగా ఇంట్లో కనిపించక పోవడంతో తల్లిదండ్రులు చుట్టూ పక్కల ఎంత వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు.దీంతో మియాపూర్ పోలీస్ స్టేషన్ లో తండ్రి నరేష్ పిర్యాదు చేశాడు.పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ముమ్మరం చేశారు.ఈ క్రమంలో గురువారం రాత్రి సమయంలో నదిగడ్డ సమీపంలో చెట్ల పొదల్లో దుర్వాసన వస్తుందని అక్కడ స్థానికులు మియాపూర్ పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా మృత దేహం పూర్తిగా కుళ్లిపోయి దుర్వాసన వస్తుంది.మృత దేహం పై ఉన్న దుస్తులను గమనించి బాలిక వసంత గా గుర్తించి తల్లి దండ్రులకు సమాచారం అందించారు.వసంత అనుమానాస్పద స్థితిలో కుళ్లి పోయిన స్థితిలో మృత దేహం లభించడంతో పలు అనుమానాలు కలుగుతున్నాయి.తల్లిదండ్రుల ఇచ్చిన పిర్యాదు మేరకు మియాపూర్ పోలీసుల కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

జి. కొండూరు జూన్ 14 , (వార్త ప్రభ ప్రతినిధి): నెలసరి మరమ్మత్తుల నిర్వహణలో భాగంగా మండలంలోని జి.కొండూరు, కుంటముక్కల విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో నేడు అనగా శనివారం కరెంటు నిలిపి వేయడం జరుగుతుందని మండల విద్యుత్ శాఖ ఏఈ రామ మోహనరావు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 11.00 గంట వరకు కరెంట్ ఉండదని ఆయన తెలియజేశారు.రెండు విద్యుత్ ఉపకేంద్రాల పరిధిలోని గ్రామాల ప్రజలు సహకరించవలసిందిగా కోరారు.

ముఖ్యమంత్రి ఆలోచనలను ఆచరణలో పెడదాం

ప్రభుత్వ సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రజలకు చేరువ చేద్దాం – రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

విజయవాడ పశ్చిమ జూన్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరచి దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలపాలన్న ముఖ్యమంత్రి ఆలోచనలను ఆచరణలో పెట్టడంతో పాటు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికీ చేరువ చేయడంలో సమాచార, పౌర సంబంధాల శాఖ సఫలీకృతమయ్యేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలుబీ గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలుబీ గృహ నిర్మాణ శాఖ మంత్రిగా నియమితులైన కొలుసు పార్థసారథిని శుక్రవారం పెనమలూరు మండలం, తాడిగడప కామినేని ఆసుపత్రి రోడ్డులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందజేశారు. అనంతరం సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రస్తుత పరిస్థితులు, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించి ప్రచార విధివిధానాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి వంటి సమాచార, పౌర సంబంధాల శాఖ పనితీరు ఎంతో కీలకమైందన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి పేద, బడుగు, బలహీన వర్గాల ఆర్థికాభివృద్ధికి అమలుచేసే సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువచేయడంలో వినూత్న విధానాలను అవలంబించాల్సిన అవసరముందన్నారు. ప్రస్తుతం అమలుచేస్తున్న విధానాలతో పాటు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని భిన్న ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడంలో సఫలమైనప్పుడు, వాటిని ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకున్నప్పుడు ముఖ్యమంత్రి ఆలోచనలను ఆచరణలో పెట్టినవారమవుతామని అన్నారు. ఈ దిశగా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో సమన్వయపరచుకొని ముందుకు వెళ్లాలని మంత్రి కొలుసు పార్థసారథి సమాచార శాఖ అధికారులకు సూచించారు.మంత్రిని కలిసిన వారిలో సమాచార, పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు ఎల్.స్వర్ణలత, సంయుక్త సంచాలకులు పి.కిరణ్ కుమార్, టి.కనక్తారిబాయి, చీఫ్ ఇంజనీర్ ఒ.మధుసూధన్‌రావు, ఆర్ఐఈ సీవీ కృష్ణారెడ్డి, డిప్యూటీ డైరెక్టర్లు బి.పూర్ణచంద్రరావు, ఏడీలు జీవీ ప్రసాద్, ఎం.భాస్కర్ నారాయణ, డీఐపీఆర్‌వో యు.సురేంద్రనాథ్, డీపీఆర్‌వో ఎస్‌వీ మోహనరావు, డివిజనల్ పీఆర్‌వో కె.రవి, ప్రచార సహాయకులు వీవీ ప్రసాద్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ అంగీకార అవగాహన ఒప్పందం!!!

మచిలీవట్నం ఫిబ్రవరి 1 , (వార్త ప్రభ ప్రతినిధి):రూ. 5.38 కోట్లతో గుల్లలమోద, ఎదురుమొండి గ్రామాలలో మత్స్యకారుల అభివృద్ధికి పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ కృష్ణాజిజిల్లా మధ్య పరస్పర అంగీకార అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పరస్పర అంగీకార పత్రాలపై సంతకాలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాగాయలంక మండలంలోని గుల్లలమోద, ఎదురుమొండి గ్రామాల మత్స్యకార సమాజ శ్రేయస్సు కోసం పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ రూ. 5.38 కోట్లను వెచ్చించడం సంతోషకరమైన విషయంగా పేర్కొన్నారు.లోతైన సముద్రంలో ఫిషింగ్ కోసం బోట్లు ఏర్పాటు, చేపల రవాణ వాహనం కొనుగోలు, మత్స్యకారులు వలలను మరమ్మతులు చేసుకునేందుకు భవన నిర్మాణం, సోలార్ పద్ధతిలో చేపలను ఎండబెట్టుకునేందుకు ప్లాట్ఫారం నిర్మాణం, నీటి నిల్వ ట్యాంక్ నిర్మాణం, విద్యుత్ సదుపాయం, ఆరోగ్య సంరక్షణ తాగు నీటి సౌకర్యాల కల్పన, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అధునాతన పరికరాలు సమకూర్చటం వంటి వాటి కోసం ఈ నిధుల మొత్తాన్ని వెచ్చించటం జరుగుతుందన్నారు. జిల్లా అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందిస్తున్న పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రతినిధులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ చీఫ్ జనరల్ మేనేజర్ మానికొండ ప్రభాకర్, మేనేజర్ సురేష్ కుమార్, జిల్లా మత్స్యశాఖ అధికారిణి వి శివ సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

సివిల్స్ ప్రిలిమ్స్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

◆ ఈ నెల 16న విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు ◆ పూర్తి సన్నద్ధంగా ఉండాలి ◆ 25 కేంద్రాల్లో 11,112 మంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు ఏర్పాట్లు

◆ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

విజయవాడ పశ్చిమ జూన్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఈ నెల 16వ తేదీ ఆదివారం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) నిర్వహించనున్న ప్రతిష్టాత్మక సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష-2024కు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎన్.డిల్లీరావు తెలిపారు.యూపీఎస్సీ ఈ నెల 16న దేశ వ్యాప్తంగా సివిల్స్ ప్రిలిమ్స్ నిర్వహించనున్న నేపథ్యంలో కలెక్టర్ డిల్లీరావు శుక్రవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో యూపీఎస్సీ పరిశీలకులు సుబ్రహ్మణ్యంతో కలసి పరీక్షా కేంద్రాల సూపర్ వైజర్లు, సహాయ సూపర్ వైజర్లతో సమావేశం నిర్వహించారు. పరీక్ష నిర్వహణ సన్నద్ధతపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ విజయవాడలో 25 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించనున్న పరీక్షకు 11,112 మంది అభ్యర్థులు హాజరుకానున్న నేపథ్యంలో పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు పటిష్ట ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలన్నారు. ఉదయం 9.30 గం. నుంచి 11.30 గం. వరకు పేపర్-1, మధ్యాహ్నం 2.30 గం. నుంచి 4.30 గం. వరకు పేపర్-2 పరీక్ష జరగనుందని తెలిపారు. పరీక్ష నిర్వహణకు 25 మంది రూట్ అధికారులు, 25 మంది సూపర్‌వైజర్లు, 25 మంది సహాయ సూపర్‌వైజర్లు పరీక్ష నిర్వహణను పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖను, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని వైద్య, ఆరోగ్య శాఖను, విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఆయా రూట్లలో అదనపు బస్సులను నడపాలని ప్రజా రవాణా అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీటీవీల నిఘాతో పాటు జామర్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ డిల్లీరావు ఆదేశించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లను చేయాలని.. చెక్ లిస్ట్ ప్రకారం ఏర్పాట్లను పూర్తిచేయాలని స్పష్టం చేశారు. అభ్యర్థులు నిబంధనలను తూచా తప్పకుండా పాటించేలా చూడాలని స్పష్టం చేశారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్, డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్యం, విద్యుత్, ఏపీఎస్ఆర్టీసీ, మునిసిపల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు పెండింగ్ జీతాలువెంటనే చెల్లించాలి

ఎమ్మెల్యే వసంతకు సిఐటియు వినతి

ఇబ్రహీంపట్నం జూన్ 14(వార్తా ప్రభ ప్రతినిధి):- కొండపల్లి మున్సిపల్ కార్మికులకు ఎన్నికల కోడ్ రీత్యా నాలుగు నెలలుగా జీతాలు పెండింగ్లో ఉన్నాయని తక్షణమే ఎమ్మెల్యే వసంత జోక్యం చేసుకొని సిడిఎంఏ ఆప్కాస్ సీఈవో మరియు ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి మున్సిపల్ కార్మికులకు రావలసిన జీతభత్యాలను తక్షణమే విడుదలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.కొండపల్లి మున్సిపాలిటీలో కార్మికులకు నాలుగు నెలలుగా జీతాలు లేక ఇంటి అద్దెలు చెల్లించలేక, కరెంటు బిల్లులు చెల్లించలేక నిత్యావసర వస్తువులు కూరగాయలు బియ్యం తదితర సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే వసంత దృష్టికి సిఐటియు మున్సిపల్ వర్కర్స్ తీసుకెళ్లడం జరిగింది. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వసంత నూతన ప్రభుత్వం లో మొదట కొన్ని ఇబ్బందులు ఉంటాయని ఓపిక పట్టాలని మీ సమస్యను త్వరగా పరిష్కరిస్తామని తెలియజేశారు. మున్సిపల్ కార్మికులకు పెండింగ్ నాలుగు నెలల జీతాలు రెండు జతల యూనిఫాం సభ్యులు చెప్పులు ఇతర సేఫ్టీ పరికరాలు కార్మికులకు ఇవ్వాలని విన్నపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు కొండపల్లి మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు దేవుళ్ళు , కార్యదర్శి సురేష్, సభ్యులు రమణ లక్కయ్య అంకాలు రాజు మణికంఠ అరుణ్ రెడ్డి కృష్ణ కాళిదాసు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల్లో యదేచ్ఛగా సెల్ ఫోన్ టవర్ల నిర్మాణం.....

పట్టించుకోని ప్రభుత్వాధికారులు...

రేకుల ఇండ్లకు లేని పరిమిషన్లు, సెల్ ఫోన్ టవర్లకు ఎక్కడివి....

ఇండ్ల మధ్యలో టవర్ నిర్మాణాల వల్ల ప్రమాదం ఉందంటూ కమిషనర్, ఎమ్మార్వో, మేయర్ లకు ఫిర్యాదు చేసిన : శ్రీ లక్ష్మీ నరసింహా స్వామీ కాలనీ వాసులు.....

జవహర్ నగర్,జూన్,14:(వార్తా ప్రభ)జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్, 28వ డివిజన్, శ్రీ లక్ష్మీ నరసింహా స్వామీ కాలనిలోని , సర్వే నెంబర్ 691లో ఎలాంటి అనుమతులు లేకుండా గతంలో తాత్కాలిక సెల్ ఫోన్ టవర్ ను ఏర్పాటు చేయడం జరిగింది. అది కాస్త ఇప్పుడు అదే (సర్వే నెం.. 691) ప్రభుత్వ స్థలంలో పర్మినెంట్ గా ఉండే విధంగా సన్నాహాలు చేస్తూ గత వారం రోజుల నుంచి సెల్ ఫోన్ టవర్ నిర్మాణంలో గుర్తుతెలియని వ్యక్తులు నిమగ్నమై పనులు కొనసాగిస్తున్నారు. ఇదంతా జరుగుతున్న జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, రెవెన్యూ యంత్రాంగం నిమ్మకు నీరు ఎత్తనట్టుగా వ్యవహరించడం జవహర్ నగర్ ప్రజలకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో నిరుపేదలు చిన్న రేకుల ఇల్లు కట్టుకుంటేనే పర్మిషన్లు లేవంటూ కూల్చివేసే ప్రభుత్వ అధికారులు, సెల్ ఫోన్ టవర్లకు అనుమతులు ఎక్కడివంటూ, ఇలా పర్మినెంట్ గా సెల ఫోన్ టవర్ ను నిర్మించి వేలకు వేలు కిరాయిలు దండుకునే వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏంటని జవహర్ నగర్ ప్రజలు ఆశ్చర్య పడుతున్నారు... ఈ సెల్ ఫోన్ టవర్ల వల్ల చుట్టుపక్కల కుటుంబాల ప్రజలకు ప్రమాదమంటూ, శ్రీ లక్ష్మీనరసింహా కాలనీవాసులు, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ తాజ్ మోహన్ రెడ్డి, కాప్రా ఎమ్మార్వో ఎమ్మార్వో సుచరిత, జవహర్ నగర్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , మాజీ సర్పంచ్ కారంగుల శంకర్ గౌడ్ కు ఫిర్యాదు చేయడం జరిగింది....ఫిర్యాదును తీసుకున్న వీరంతా , సెల్ టవర్ నిర్మాణ స్థలాన్ని సందర్శించి నిజనిర్ధారణ చేసి టవర్ నిర్మాణాన్ని నిలిపివేస్తామని ఇక్కడ ప్రజలకు హామీలు ఇవ్వడం జరిగింది.....ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ నరసింహా స్వామీ కాలనీ అధ్యక్షుడు కె కె చారి, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు వెంకన్న, కోశాధికారి నరేష్ , సభ్యులు రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

జనసేన వీర మహిళ సుజాత ఆకస్మిక మృతి

ఇబ్రహీంపట్నం, జూన్ 14 (వార్తా ప్రభ ప్రతినిధి):- కొండపల్లి జనసేన పార్టీ వీరమహిళ సామల సుజాత (35) గురువారం రాత్రి గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఆమెకు భర్త, ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. సీపీఎం సీనియర్ నేత సామల గాలీబ్ రావు మేనకోడలు అయిన సుజాత జనసేన పార్టీలో చురుకైన నాయకురాలిగా ఉన్నారు. పార్టీ నిర్వహించే ప్రతి కార్యక్రమంలో ఆమె పాల్గొంటూ పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఇటీవల ఎన్టీటీపీఎస్ కాలుష్య నియంత్రణ ప్రజా పోరాట సమితి సభ్యురాలిగా ఉద్యమంలో ముందు వరుసలో ఉండటమే కాకుండా కమిటీలో కీలకంగా ఉన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే మహాకూటమి విజయం కోసం ప్రచారం నిర్వహించారు. శక్తి వంచన లేకుండా పనిచేశారు. ఆమె మృతితో జనసేన, బీజేపీ, టీడీపీలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

ఎమ్మెల్యే వసంత నివాళి జనసేన పార్టీ వీర మహిళ సుజాత మృతి విషయం తెలుసుకున్న మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కొండపల్లిలోని ఆమె నివాసంలో భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. సుజాత అకాల మరణం పార్టీకి తీరని లోటన్నారు. నివాళులర్పించిన వారిలో ఎమ్మెల్యే వసంత తనయుడు ధీమంత్ సాయి, జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్ చార్జి అక్కల గాంధీ, జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మీకుమారి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, జన సైనికులు, వీర మహిళలు, టీడీపీ నాయకులు, తెలుగు మహిళలు, బీజేపీ నాయకులు, మహిళా మోర్చా నాయకులు ఉన్నారు.

శ్రద్ధ గా చదువుకుని ఉన్నత స్థానంకు రావాలి-కార్పొరేటర్ హమీద్ పటేల్

శేరిలింగంవల్లి,జూన్ 14 (వార్తాప్రభ):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

నిర్వహిస్తున్న,ప్రొఫెసర్ జయ శంకర్ బడి బాట కార్యక్రమంలో కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ శుక్రవారం ఎ ా ల ్ ా న ట ం జరిగింది.కొండాపూర్ డివిజన్ కొత్తగూడలో గల ఏంపిపిఎస్ ప్రభుత్వ పాఠశాల నందు నిర్వహించిన ప్రొఫెసర్ జయ శంకర్ బడి బాట కార్యక్రమంలో పాల్గొని,పలువురు చిన్నారులకు పలక,బలపాలు, పెన్సిల్లు,పుస్తకాలు పంపిణి చేసి,మంచిగా చదివి,ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కార్పొరేటర్ హమీద్ పటేల్ చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులకు అక్షరాభ్యాం చేయించి చిన్నారులచే అక్షరాలు దిద్దించి,ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా ఏంఈఓ కే.వెంకటయ్య, ఏంయన్ఓ కే.రాములు, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఏం ఏం. నాగయ్య,మౌరి టెక్ ఫౌండేషన్ నిర్వాహకులు స్వర్ణ రెడ్డి, సీనియర్ నాయకులు ఆర్ జంగం గౌడ్,నీలం లక్ష్మి నారాయణ ముదిరాజ్,కేశం కుమార్ ముదిరాజ్,నీలం లక్ష్మణ్ ముదిరాజ్,మొహ్మద్ ఖాసీం,మొగుల స్వామి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ తెల్లరాయి ట్రిప్పర్ పట్టివేత

చేజర్ల జూన్ 14 (వార్తాప్రభ) మండలంలోని కోటితీర్థం గ్రామం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా తెల్ల రాయిని ట్రిప్పర్ ద్వారా అక్రమంగా శుక్రవారం ఉదయం తరలిస్తుండ డంతో ఆ ఊరి గ్రామస్తులు మండల రెవెన్యూ అధికారులకు మరియు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగినది. సమాచారం అందుకున్న వెంటనే రెవెన్యూశాఖ పోలీసులు అక్కడికి వెళ్లి తెల్లరాయి తోలుతున్న వాహనాలను అడ్డుకున్నారు.ఆ వాహనాలను వెంటనే అధికారులు స్వాధీనం చేసుకొని చేజర్ల పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది.

మైలవరం టౌన్లో జఠిలంగా మారుతున్న ట్రాఫిక్ సమస్య

రోడ్డుపైనే వాహనాలు పార్కింగ్... అయినా పట్టించుకునేవారేరి....?

మైలవరం:జూన్ 14 , (వార్త ప్రభ ప్రతినిధి): ఎన్టీఆర్ జిల్లా,మైలవరం టౌన్ లో రోజురోజుకు ట్రాఫిక్ సమస్య జఠిలంగా మారుతుంది.తిరువూరు, నూజీవీడు, పోస్ట్ ఆఫీస్, పొందుగల రోడ్లు వాహనాలకు పార్కింగ్ స్థలాలుగా మారాయి.దీంతో పట్టణవాసులు ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. అయినా పోలీసులు కానీ, పంచాయితీ పాలకులు గాని పట్టించు కోవడంలేదని పట్టణవాసులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ట్రాఫిక్ సమస్యను నియంత్రించడంలో సంబంధిత శాఖ అధికారులు ఎందుకు వెనకాడుతున్నా రో అర్థం కావడం లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు.పోలీస్ ఉన్నత అధికారులైనా స్పందించి మైలవరం టౌన్ లో ట్రాఫిక్ సమస్యను పరిష్కరిం చాలని కోరుతున్నారు.

కూకట్ పల్లి లాడ్జిల్లో పోలీసుల తనిఖీలు.

కూకట్ పల్లి, జూన్ 14 (వార్తాప్రభ):కూకట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పలు ప్రాంతాల్లో శుక్రవారం పోలీసులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నివారించేందుకు కూకట్ పల్లి సీఐ కృష్ణమోహన్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలను నిర్వహించినట్లు పోలీసులు వెల్లడించారు. అదే విధంగా లాడ్జిల్లో సైతం తనిఖీలు చేపట్టి నిర్వాహకులకు సూచనలు చేశామని తెలిపారు. ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎర్రబెల్లి ఊసరవెల్లి

◆ చెల్లని పైసకు గీతలు ఎక్కువ అంటున్న స్థానికులు ◆ ఊసరవెల్లి రంగులు మార్చినంత ఈజీగా జెండాలు మార్చడమే ఆయన రాజకీయం ◆ తను ఏ పార్టీలో చేరిన అన్నం పెట్టిన ఇంటికి కన్నం పెట్టడమే ఆయన నైజం ◆ కుహనా జర్నలిస్టులతో పాలకుర్తిలో ఝాన్సీ రెడ్డి పై కుయుక్తులు ◆ ఏ రోటి కాడి పాట ఆరోటి కాడ పాడుడే ఆయన నైజం అంటున్న స్థానికులు ◆ చెప్పేది రాజనీతులు దూరేది దొమ్మరి గుడిసెలు అన్న చందంగా ఆయన తీరు ◆ ఝాన్సీ రెడ్డి పై తప్పుడు ఆరోపణలు చేస్తే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని ప్రజల సందేశం ◆ ఫోన్ టాపింగ్ సూత్రధారి ఎర్రబెల్లినని ఆరోపణలు ◆ ఊసలు లెక్కపెట్టే రోజులు దగ్గర పడ్డాయని ఊహాగానాలు

తొర్రూరు జూన్ 14(వార్తా ప్రభ) పాలకుర్తి నియోజకవర్గం లో కోరలు చాచి రాజకీయాల్లో విషం చిమ్మిన కాలనాగు లాగా, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పై విమర్శలు చేయడమే, తనకు మిగిలిన బాధ్యతగా ఎర్రబెల్లి దయాకర్ రావు, తన నయ జర్నలిస్టులతో పూటకొక్క మాట గంటకొక తీరుగా, ఝాన్సీ రెడ్డి రాజకీయాలపై, తన భజన పరులతో, బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నాడని స్థానిక ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాలకుర్తి ప్రజల ఆదరణను అలుసుగా తీసుకొని 15 సంవత్సరాలు, నిమురుగప్పిన నిప్పులాగా, మహాభారతంలో మాయా జూదం లాగా, పాలకుర్తి ప్రజల్ని మోసం చేశాడని, స్థానికుల ఆరోపణ, పక్క నియోజకవర్గం నుండి పాలకుర్తికి వలస వచ్చి, "ఇసుంటా రమ్మంటే ఇల్లంతా నాదే అన్న చందంగా"నెమరుగొమ్ముల సుధాకర్ రావు కుటుంబానికి, బాహుబలిని మింగిన కట్టప్పల, పాలకుర్తి నియోజకవర్గం లో రాజకీయాలు చేసి, ప్రజల్ని వంచించింది కాక, సప్త సముద్రాలు దాటి, పుట్టిన గడ్డకు మెట్టిన ప్రాంతానికి మేలు చేయాలని తన యావదాస్తిని అమెరికాలో వదులుకొని, పాలకుర్తి ప్రజలకు సేవ చేయాలని ప్రజల కష్టాలలో కన్నీళ్లలో, తోడుండాలన్న ఝాన్సీ రెడ్డి, ఆశయాలకు, పాలకుర్తి నియోజకవర్గం లో అణువణున అడ్డుపడుతూ, కాంగ్రెస్ పార్టీలో ఎర్రబెల్లి చేరుతాడని, కల్లబొల్లి మాటలతో, ప్రజల్ని కన్ఫ్యూజ్ చేయడమే తన లక్ష్యంగా ప్రయత్నించడం సిగ్గుచేటు అంటున్నారు ప్రజలు. ఈయన ఎత్తుగడలను బ్లాక్ మెయిల్ రాజకీయాలను పాలకుర్తి ప్రజలు గమనిస్తూనే ఉన్నారనే సంగతి ఎర్రబెల్లి తెలుసుకుంటే మంచిదని, స్థానికులు భావిస్తున్నారు. గతంలో ఎతి కుటుంబానికి ఎసరుబెట్టిన ఎర్రబెల్లి, ఝాన్సీ రెడ్డి కుటుంబానికి ఏసరు పెట్టాలని చూస్తే పాలకుర్తి ప్రజలు ఉపేక్షించారనే సంగతి మరిచితే దానికి తగిన మూల్యం చెల్లించవలసి ఉంటదని స్థానికులు చెప్పుకొస్తున్నారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో, ఎర్రబెల్లికి ప్రజలు గుణపాఠం చెప్పిన, తాను ఆత్మ పరిశీలన చేసుకోకుండా, "గురిగింజలాగ మాట్లాడడం ఆయన దిగజారుడు రాజకీయాలకు, అద్దం పడుతుందని ముచ్చటిస్తున్నారు. గతంలో తన రాజకీయ భవిష్యత్తు టిడిపి తోనే, ప్రారంభమైందని, ఎన్టీ రామారావు తనకు దేవుడని, చెప్పి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, టిడిపి పార్టీలో ప్రభుత్వ విప్ గా పనిచేసి, "అన్నం పెట్టిన పార్టీకే కన్నం పెట్టి, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మోచేయి నీరు తాగి, పచ్చ జెండా పార్టీని లేకుండా చేసిన, దౌర్భాగ్యుడిగా, తెలంగాణ రాష్ట్రంలో ఆరోపణలు లేకపోలేదు, తెలంగాణ రాష్ట్రం కోసం తెలంగాణ ప్రజలు విద్యార్థులు మేధావులు, ఆత్మ బలిదానాలు చేసుకొని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏకైక లక్ష్యంగా పని చేస్తుంటే, "ఊరంతా ఒక్కరోకు పోతుంటే ఊసు కల్లోడు ఇంకొక రోకు పోయిన చందంగా"తెలంగాణ ఉద్యమకారులపై విద్యార్థి నాయకుల పై, తన అధికార అహంకార అక్కసు వెళ్లబోసుకొని, చంద్రబాబు ఎంగిలి మెతుకులకు ఆశపడ్డ వ్యక్తి ఎర్రబెల్లి, తెలంగాణ ఉద్యమంలో, ఎర్రబెల్లి ఊసే లేదు, 2014 వరకు సాగిన ఉద్యమంలో 1200 మంది విద్యార్థుల ఆత్మ బలిదానాల, మూలంగా ఏర్పడిన తెలంగాణలో, "మేక వన్నె పులిలాగా"తన్నీరు హరీష్ రావు సమక్షంలో టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకొని, పచ్చ జెండాను పటాపంచలు చేసిన, వ్యక్తి ఎర్రబెల్లి, తెలంగాణ రాష్ట్రంలో నయవంచకులు ఎవరు అంటే మొదటి వరసలో ఎర్రబెల్లి ఉంటాడనేది ప్రజల నానుడి. ఇలాంటి మోస రాజకీయాలను, పాలకుర్తి నియోజకవర్గం లో పాతర వేయాలని ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో, చాకలి ఐలమ్మ సాహసాన్ని, మరొకసారి నిరూపిస్తే, ఆత్మ పరిశీలన చేసుకోకుండా, "పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్న తీరుగా" ఎర్రబెల్లి దయాకర్ రావు, ఝాన్సీ రెడ్డి రాజకీయాలకు చెక్ పెట్టబోతున్నాడని మంత్రి కాబోతున్నానని, దిక్కుమాలిన మాటలు, మాట్లాడడం పాలకుర్తిలో చేర్చనీ అంశంగా మారింది. ఎన్నికల్లో ఓడిపోయినోడు పదవుల్లో మంత్రి అయితాడా అని స్థానికులు చర్చించుకుంటున్నారు. మంత్రి పదవి అంటే ఎర్రబెల్లికి, ఓ ఇంద్రజాల ప్రదర్శకుడు, ఇంద్రజాలం చేసినంత ఈజీగా అనుకుంటున్నాడేమో అని ముచ్చటిస్తున్నారు. ఓ సామెత ఉంది "చదువు ఉన్నా లేని తెలివి వ్యర్థం చదువు లేని తెలివి ప్రమాదమని", చెప్పిన సామెతకు ఎర్రబెల్లి సాక్ష్యంగా పాలకుర్తిలో కనిపించడం, హాస్యాస్పదం.

చెరువును తలపిస్తున్న రోడ్డు

కంకిపాడు జూన్ 14 (వార్తా ప్రభ, ప్రతినిధి)ఆ రోడ్డులో ప్రయాణం ప్రమాద భరితం, వర్షం పడిందంటే ఆ రోడ్డు చెరువును తలపిస్తుంది ద్విచక్ర వాహనదారులు నుంచి పెద్ద వాహనాలు వరకు రోడ్డుమీద వెళ్లాలంటే ప్రాణ

నంకటంగా వుంది. ద్విచక్ర వాహనదారులు పలుమార్లు పడి ప్రమాదాలు జరిగి గాయాల పాలవడం , లోడ్ ఆటోలు బోల్తా పడి నరుకు నష్టపోవడం నిత్య క్ష్వచ్ఛంగా గా మారింది. వివరాల్లోకి వెళితేఉయ్యూరు, విజయవాడ, కంకిపాడు మీదుగా గుడివాడ, గన్నవరం, చుట్టుపక్కల గ్రామాలకు వెళ్ళడానికి పునాదిపాడు ప్లై ఓవర్ అండర్ పాస్ నుంచే వెళ్లాలి ఈ రోడ్డు నుంచి నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి అండర్ పాస్ కు ఆనుకొని పునాదిపాడుకు వెళ్లే రోడ్డు మధ్యలో ఏర్పడిన గుంట గత కొన్ని సంవత్సరాలుగా ఉండటంవల్ల పెద్ద గొయ్యిలాగా మారింది. ఈ రోడ్డుపై ప్రయాణం సాగించే ప్రయాణీకులకు నిత్యం నరకం కనబడుతుంది. చినుకు పడితే చాలు చిత్తడిగా మారి.. కొద్ది పాటి వర్షానికే చెరువును తలపిస్తోంది. గతంలో సంబంధిత అధికారులు తాత్కాలికంగా గుంటలు పూడ్చి చర్యలు తీసుకున్న. ఇలా పూడ్చగానే.. మళ్లీ గుంతలు ఏర్పడయి. అండర్ పాస్ నుంచి పునాదిపాడు పంచాయతీ కార్యాలయం వరకు గుంటల మధ్య రోడ్డు వెతుక్కుని వెళ్లే దుస్థితి. దీనికి ప్రధాన కారణం ప్రధాని రహదారి వెంబడి చిరు వ్యాపారులు ఆక్రమించుకోవడం వలన రోడ్డు మీద పడిన వర్షం వెళ్లే దారి లేక రోడ్డు మధ్య గుంటల్లో చేరి కాలవలు, చెరువులను తలపిస్తున్నాయి. ఈ రహదారిలో వెళ్లాలంటే ప్రజలు తమ గమ్యస్థానాలకు చేరుకునే వరకు ప్రణాలను అరిచేతిలో పెట్టుకోవాల్సిందే. గత ప్రభుత్వం సంక్షేమం పేరుతో ఉచితంగా డబ్బులు పంచి రోడ్లు అభివృద్ధి చేయటం లేదంటూ ప్రతిపక్షంగా ఉన్న తెలుగుదేశం, జనసేన పార్టీలు గగ్గోలు పెట్టారు. ఇప్పుడు వర్షాకాలం మొదలయ్యింది చిన్నపాటి వర్షానికి గుంతల్లో నీరు చేరి ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంది. పునాదిపాడు ఒకటే కాదు,చుట్టుపక్కల గ్రామాల్లో రోడ్లు స్థితి దాదాపు ఈ విధంగానే ఉంది. ప్రస్తుతం ప్రభుత్వంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని రోడ్డు నిర్మాణం మరియు మరమ్మత్తు పనులు త్వరగా చేపట్టి ప్రయాణికులను ప్రమాదాల నుంచి రక్షించాలని వేడుకుంటున్నారు.

ఆర్టీఈ విద్యార్థులను నుండి అదనపు ఫీజుల వసూలను అరికట్టండి

డీఈఓ కోరిన పీడీఎస్ యూ నాయకులు

ఎమ్మిగనూరు జూన్ 14 , (వార్త ప్రభ ప్రతినిధి): జిల్లాలో ప్రైవేట్ ,కార్పొరేటు విద్యా సంస్థలలో ఉచిత విద్యా కోసం చేరిన విద్యార్థులను ప్రైవేట్ యాజమాన్యాలు అదనపు ఫీజులు పేరుతో వసూలను అరికట్టాలని పీడీఎస్ యూ రాష్ట్ర కార్యదర్శి రాజేశ్ డిమాండ్ చేశారు అనంతరం డీఈఓ కార్యాలయం నందు డీఈఓ శామ్యూల్ పాల్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యా హక్కు చట్టంలో భాగంగా పేద వారికి ,అనాధ పిల్లలకి ,హెచ్ఐవి,ట్రాన్స్ జెండర్ వివిధ రకాల చెందిన వారికి ప్రవైట్ విద్యాసంస్థలో ఉచితంగా 25 శాతం సీట్లు ఇవ్వాలనీ సుప్రీం కోర్టు ఆదేశాలు ఇచ్చారన్నారు. కానీ జిల్లాలో చాలా విద్యా సంస్థల యాజమాన్యాలు ముందుగా ఫీజులు కట్టలిని, అందులో ప్రభుత్వం వారికి ఇచ్చే ఫీజులను కంటే అదనంగా 10 వేలు నుండి 20 వేలు వరకు ముందే ఫీజులు కట్టాలినీ విద్యార్థుల తల్లిదండ్రులు ఒత్తిడి చేస్తున్నారన్నారు. ఇదేం అడిగినా వారిని యాజమాన్యాలు మా ఫీజులు మీరు కట్టలేరు కాబట్టి వేరే చోట చదువుకోండినీ భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. కొన్ని చోట్ల అయితే ఆర్టీఈ విద్యార్థులను వేరుగా కూర్చోబెట్టి విద్యను బోధిస్తున్నారనీ, ఇది తీవ్రవివక్ష గా ఆందోళన వ్యకం చేశారు.

ఆర్కే ఇంజనీరింగ్ కాలేజీలో 2025 ప్లేస్మెంట్స్ ప్రారంభం

ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణయ్య

ఇబ్రహీంపట్నం,జూన్14(వార్తా ప్రభ ప్రతినిధి):- కేతనకొండ ఆర్కేకాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ – 2025 ప్లేస్ మెంట్స్ గురువారం ప్రారంభమయ్యాయి. కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు ఈ క్యాంపస్ రిక్రూట్ మెంట్ డ్రైవ్ కు అర్హులని ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణయ్య తెలిపారు. మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్లో చదువుతున్న గిరిధర్ గోపాల్, హైదరాబాద్ కు చెందిన డెలిగేంట్ ఎస్ఎస్ఎం సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కోర్ కంపెనీలో డిజైన్ ఇంజనీర్ గా ఎంపికయ్యాడు. కళాశాలలో ఫైనల్ ఇయర్ తరగతులు ప్రారంభంకాకుం డానే ప్లేస్మెంట్ రావడం విశేషమన్నారు. కళాశాల చైర్మన్ ఎం.ఎం. కొండయ్య, సెక్రటరీ డాక్టర్ మహేంద్ర నాథ్, ప్రిన్సిపాల్ డాక్టర్ కొండగుంట రామకృష్ణయ్య, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.సాయిరాం, ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ ఆఫీసర్ జి.నరేంద్ర సంతోష్ కుమార్, కళాశాల యాజమాన్యం గోపాల్ ను అభినందించారు.

జర్మనీలో ఘనంగా తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు వేడుకలు

జర్మనీ : జర్మనీలోని ఫ్రాంక్ఫర్ట్లో ఎన్ఆర్ఐ టీడీపీ విభాగం ఆధ్వర్యంలో మినీ మహానాడు ఘనంగా నిర్వహించారు. ఏపీలో విధ్వంసకర పాలన, నియంత పాలన వధించినందుకు గాను జర్మనీలో విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కావలి గ్రీష్మతో పాటు జర్మనీ ఎన్ఆర్ఐ టీడీపీ నేతలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా కావలి గ్రీష్మ మాట్లాడుతూ.... "ఈ ఎన్నికల్లో ఎన్ఆర్ఐలు టీడీపీ విజయ కోసం ఎనలేని కృషి చేశారు. ఎన్నికల ముందు కొన్ని నెలల పాటు మీ ఉద్యోగాలు, కుటుంబాల్ని వదలి రాష్ట్రంలోనే ఉంటూ పార్టీ కోసం పనిచేసిన తీరు అభినందనీయం. నియంత జగన్ రెడ్డి సామ్రాజ్యాన్ని నేలమట్టం చేసిన యోధుడు మన అధినేత నారా చంద్రబాబు నాయుడు. ఐదేళ్ల క్రితం ఎన్నికల్లో కేవలం 23 స్థానాలకు పరిమితమైన దశ నుంచి జగన్ వంటి అరాచక, విధ్వంసకర పాలకుడికి ఎదురొడ్డి పోరాడి అద్భుత, అసాధరణ విజయాన్ని మనకు అందించిన ఘనత చంద్రబాబు గారిదే. అభివృద్ధి, సంక్షేమం రెండూ జరగాలని ఆయన కోరుకుంటారు. కేవలం రాష్ట్రాభివృద్ధి చెందితే సరిపోదని దేశం కూడా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షిస్తారు. 2014లో ఒకవైపు విభజనతో నష్టపోయిన

రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో నడిపిస్తూ ప్రజలందరికీ సంక్షేమ ఫలాలను అందించిన దార్శనికుడు చంద్రబాబు. 2019 లో తెలుగు ప్రజలు చేసిన ఒక్క తప్పిదానికి ఐదేళ్లు అంధకారంలో ఏపీ మగ్గిపోయింది. నవరత్నాల పేరుతో ల్యాండ్, శాండ్, వైన్, మైన్లో ఇష్టారాజ్యంగా జగన్ రెడ్డి ప్రభత్వం దోచుకుంది. రాష్ట్రానికి కొత్తగా ఒక్క పరిశ్రమను తీసుకురాకపోగా ఉన్న పరిశ్రమలను తరిమేశారు. సంక్షేమ పథకాలను అందించకుండానే అందినట్లు చూపించి అప్పుల ఊబిలోకి రాష్ట్రాన్ని నెట్టేసిన ఘనత జగన్ రెడ్డిది. జగన్ రెడ్డి అరాచక ప్రభుత్వాన్ని భరించలేని ప్రజలు జగన్ రెడ్డి ప్రభుత్వానికి చావు దెబ్బ కొట్టారు. 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయారు. 11 సీట్ల నుంచి తిరిగి పుంజుకోవడానికి జగన్ రెడ్డి ఏమి చంద్రబాబు కాదు. 2019లో 175కి కేవలం 23 సీట్లు నెగ్గాం. ఇక టీడీపీ పని అయిపోయిందని ఎవరెవరో విశ్లేషణలు ఇచ్చారు. కానీ గాయపడిన సింహం నుంచి వచ్చే గర్జనలా 164 గెలిచి అఖండ విజయాన్ని సాధించాం. ఈ విజయంలో టీడీపీ ఎన్ఆర్ఐ విభాగం కూడా కీలకపాత్ర పోషించడం హర్షణీయం. ఈ విజయం అందరిది. జగన్ ప్రభుత్వంలా హింసా, విద్వేష రాజకీయాలు, పగలు, ప్రతీకారాలు తీర్చుకునే నీచ ప్రభుత్వం మనది కాదు. అటువంటి వాటిని చంద్రబాబు ప్రోత్సహించరు కూడా. దేశాభివృద్ధి, యువత భవిష్యత్తు, ప్రజా సంక్షేమమే ఆయనకు ముఖ్యం. రాష్ట్రాభివృద్ధి కోసం ఆయన చేస్తున్న పోరాటంలో మనం కూడా పాత్రను పోషించుదాం" అని గ్రీష్మ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ ఎన్ఆర్ఐ కోర్ కమిటీ సభ్యులు కుర్ర పవన్, బత్తల శివ, కొర్రపాటి సుమంత్, దాసరి వంశీ, మద్దిపట్ల తిట్టు, కోనేరు నరేష్, కుడితిపూడి శ్రీకాంత్, కండ్ర వెంకట్, మిక్కిలినేని అనిల్ తదిరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి అభినందనలు

తెలిపిన ఎన్జీవో నాయకులు

విజయవాడ : జూన్ 14 , (వార్త ప్రభ ప్రతినిధి):నాలుగోసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారాన్ని చేసి బాధ్యతలు స్వీకరించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని ఏపీఎన్జీవోస్ అసోసియేషన్ రాష్ట్ర సంఘ అధ్యక్షుడు పీ వీ శివారెడ్డి, ఇతర నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాను అందజేసి శుభాభినందనలు తెలిపారు. ఏపీ జెఏసి, ఏపీ ఎన్జీవో అసోసియేషన్

ప్రభుత్వానికి పూర్తిగా సహకరిస్తుందని, ప్రజలు పెద్ద ఎత్తున ఈ ప్రభుత్వానికి మద్దతు తెలియజేశారని, ప్రభుత్వం కూడా ప్రజల కోసం సిద్ధం చేసే కార్యక్రమాలు అన్నిటిని ప్రజల వద్దకు తీసుకువెళ్లడంలో ఉద్యోగులు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని, ఉద్యోగులకు సంబంధించిన అన్ని విషయాలలో ప్రభుత్వానికి పూర్తి చేయొద్దున అందిస్తామని కొత్త ప్రభుత్వం ద్వారా ప్రజలకు మేలైన సదుపాయాలు మేలైన పాలన అందించడంలో ఉద్యోగులు గురుతరమైన పాత్ర వహిస్తారని తెలిపారు. ముఖ్యమంత్రిని అభినందించిన వారిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పురుషోత్తమ నాయుడు, కోశాధికారి రంగారావు, ఉపాధ్యక్షులు దివి రమణ, ఎన్జీవో నాయకులు కృష్ణారెడ్డి, సచివాలయ ఉద్యోగ సంఘాల అధ్యక్షుడు జానీ భాష తదితరులు ఉన్నారు.

ఏ న్ హెచ్ 216 సీతనపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం- కూలీల పాలిట యమపాశం

కృత్తివెన్ను,జూన్ 14 (వార్తాప్రభ) : తెల్లవారుజామున కృత్తివెన్ను మండల ప్రజానీకం జాతీయ రహదారి 216 సీతనపల్లి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాద విషయం తెలిసి ఒక్కసారిగా ఉలిక్కిపడింది. మండల ప్రజానీకమే కాదు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రమే ఆ వార్త విని చలించిపోయింది. వివరాల్లోకి వెళితే, పాండిచ్చేరి నుంచి భీమవరం వైపు వెళ్లే రొయ్యల ఫీడ్ కంటైనర్, అమలాపురం అంబేద్కర్ కోనసీమ జిల్లా తాళ్లరేవు నుంచి కృత్తివెన్ను మండలం మునిపెడ వస్తున్న బొలెరో వ్యాన్ సీతనపల్లి వద్ద పుల్లల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ను ఓవర్టేక్ చేయబోయి, ఆ ట్రాక్టర్ ను ఢీ కొట్టింది. ఢీ కొట్టిన బొలెరో వ్యాన్ అదుపుతప్పి, ఎదురుగా పాండిచ్చేరి నుంచి భీమవరం వైపు వెళ్తున్న రొయ్యల ఫీడ్ కంటైనర్ను బలంగా ఢీకొనడంతో వ్యాన్ లో ఉన్న కూలీలలో ఐదుగురు అక్కడికక్కడే మరణించారు. బొలెరో వ్యాన్లో ప్రయాణిస్తున్న వారు అమలాపురం మండలం తాళ్లరేవు నుండి చేపల వేటకు మునిపెడ గ్రామానికి వెళుతున్నట్లు సమాచారం. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసు సిబ్బంది వెంటనే స్పందించి స్థానికుల సాయంతో గాయపడిన వారిని బయటకు తీసి, మెరుగైన వైద్య సేవలు అందించే క్రమంలో వారిని మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగింది. క్షతగాత్రులను తరలించే క్రమంలో ఒక వ్యక్తి మరణించినట్లు ఎస్పీ తెలియజేశారు. ఘటనా స్థలికి చేరుకున్న ఆయన ప్రమాదం ఏ రీతిగా జరిగింది? అందుకు గల కారణాలు ఏమిటి? అనే అంశాలపై స్థానిక ఎస్సై ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదనంతరం హుటాహుటిన మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. రోడ్డు ప్రమాదం తననెంతో దిగ్భ్రాంతికి గురిచేసిందని, తక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను కోరామని తెలియజేశారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ.. మత్స్యకార కూలీలు ఆరుగురు మరణించారని, చికిత్స పొందుతున్న వారిలోనలుగురు ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డారని, మరొక వ్యక్తి పరిస్థితి విషమంగా ఉందని, మెరుగైన వైద్యసేవలు అందించాల్సిందిగా వైద్యులను కోరామని తెలియజేశారు ఈ ఘటనపై మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేద తీవ్ర విచారం వ్యక్తం చేశారు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి తన దిగ్భ్రాంతిని వ్యక్తం చేయడం జరిగింది. పెడన ఎమ్మెల్యే కాగజ్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ చనిపోయిన వ్యక్తుల కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం అందేలా గౌరవ ముఖ్యమంత్రికి విన్నవించినట్లు తెలియజేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలాసౌరి తను విచారాన్ని వ్యక్తం చేస్తూ, ఈ దుర్ఘటన తనని ఎంతగానో బాధించిందని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలనికోరారు. మృతుల కుటుంబాలకు 5 లక్షలు చొప్పున ఎక్స్గ్రేషియా ఇస్తున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర ప్రకటించారు. అంతేకాక క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలు అందించేలా చూడాలని వైద్యులను కోరామని, మృతుల కుటుంబాలను మరియు క్షతగాత్రుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకొని తీరుతుందని భరోసా ఇచ్చారు సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ నయీమ్, డీఎస్పీ అబ్దుల్ సలీం, సిఐ నాగేంద్రప్రసాద్ పరిశీలించి, దుర్ఘటనకు గల కారణాలను స్థానిక పోలీసు సిబ్బంది వారిని అడిగి తెలుసుకున్నారు తక్షణ చర్యలు చేపట్టాల్సిందిగా ఆదేశించారు. వైసిపి పెడన నియోజకవర్గ ఇంచార్జ్ ఉప్పాల రాము తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు . ఏదైతేనేం క్షణకాలంలో ఆరుగురు మృత్యువాత పడ్డారు. ఒకరు ప్రాణాలతో పోరాడుతున్నారు. మరో నలుగురు ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డారు. సంఘటన స్థలానికి చేరుకున్న మృతుల తల్లిదండ్రులు బంధువులు గుండెలు పగిలేలా రోదించారు. సీతనపల్లి ఊరు ఊరంతా కదలి వచ్చింది. వాహనాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. రేవు భూషణం, గండి ధర్మ వరప్రసాద్, పెదసింగు కనకరాజు, చింతా లోవరాజు, మాదాపు నాగరాజు, అయ్యప్పన్ జయరామన్అనే వ్యక్తులు మృత్యువాత పడ్డారు. మేడిశెట్టి మహేష్ కుమార్, చింతా దుర్గాప్రసాద్, రేవు జ్ఞానేశ్వరరావు, మల్లాడి శ్రీకాంత్,సంఘాని నాగేంద్రబాబు... ఈ ఐదుగురు క్షతగాత్రులైనారు. ఎన్ హెచ్ 216 రక్త సిక్తమైంది. పెట్రోల్ బంక్ కు 50 అడుగుల దూరంలో కృత్తివెన్ను పోలీస్ స్టేషన్ కు అతి దగ్గరలో జరిగిన ఈ ఘోర రోడ్డు ప్రమాదం, సీతనపల్లి మరియు కృత్తివెన్ను మండలం ప్రజలనే కాక రాష్ట్ర ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడేలా, వెన్నులో మరణ భయంచేరి వణుకు వచ్చేలా, అందర్నీ భయభ్రాంతులను చేసింది. ఈ ఘోర రోడ్డు ప్రమాదానికి దారి తీసిన కారణాలు రెండు మితిమీరిన వేగం ఒక కారణమైతే, ముందున్న వాహనాన్ని ఓవర్టేక్ చేయాలనే తాపత్రయం మరొక కారణం. తస్మాత్ జాగ్రత్త. వాహన చోదకుల్లారా మరియు ప్రయాణికుల్లారా తస్మాత్ జాగ్రత్త.

ఘనంగా నందం వివేకవర్ధని ద్వితీయ వర్ధంతి

మచిలీపట్నం,జూన్ 14 (వార్తాప్రభ) : ప్రముఖ కథ, నవలా రచయిత సీనియర్ పాత్రికేయులు నందం రామారావు భార్య వివేకవర్ధని ద్వితీయ వర్ధంతిని కుటుంబ సభ్యులు మచిలీపట్నం, పెడ న లలో ఘనంగా నిర్వహించారు. మచిలీ పట్నం చిలకలపూడిలోని అన్నపూర్ణ వృద్ధాశ్రమ మం పెడనలోని అమ్మ ఫౌండేషన్ వృద్ధాశ్రమం లలో అన్నదానం నిర్వహించారు. మే 14, 2022 వ తేదీన గుండెనొప్పితో వివేకవర్ధని మృతి చెందారు. అన్నదాన కార్యక్రమంలో కుటుంబసభ్యులు నందం రామారావు, కుమారుడు శ్రీనివాస్(దూరదర్శన్),కుమార్తె పద్మావతి, అల్లుడు కుమ్మరిగుం ట రమేష్(మధు), అన్నపూర్ణ వృద్ధాశ్రమం నిర్వాహకురాలు కరెడ్ల సుశీల, బంధువులు పాల్గొన్నారు.

వాలంటీర్లతోపాటు అందరినీ జగన్ మోసం చేశారు

● ఇది ప్రజా విజయం ● ఎమ్మెల్యే వనమాడి వెల్లడి

కాకినాడ, జూన్ 14 (వార్తాప్రభ) : రాష్ట్రంలో ఉన్న వాలంటీర్లతోపాటు ప్రజలందరినీ వైసీపీ జగన్ ప్రభుత్వం మోసం చేసిందని అందువల్ల ఆ పార్టీకి ప్రజలు ఘోరమైన తీర్పు ఇచ్చి ప్రతి పక్ష పాత్ర లేకుండా చేశారని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు) అన్నారు. శుక్రవారం స్థానిక జగన్నాధపురంలోని వనమాడి స్వగృహంలో విలేకరులతో సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అధికారులకు వస్తే ఏమి చేస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు ప్రత్యేకమైన మేనిఫెస్టో విడుదల చేసి దానిని నెరవేర్చారన్నారు. అందుకు అనుగుణంగా ఐదు అంశాలపై సంతకాలు చేసి ఇచ్చిన మాట నిలుపుకున్నార న్నారు. డీఎస్సీ నిర్వహణ, భూ హక్కు చట్టం రద్దు, సామాజిక పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్ల తిరిగి పునరుద్ధరణ, ప్రతిభ పాట వాలు పెంపు వంటి ఐదు అంశాలపై చంద్రబాబు తొలి సంతకాలు చేసి హామీలు నిలుపుకున్నారన్నారు. కాకినాడ నగర అభివృద్ధి కోసం తాను ప్రత్యేక మేనిఫెస్టోను విడుదల చేశానని ఆ అభివృద్ధి కోసం ప్రయత్నిస్తానని కొండబాబు చెప్పారు. ఇది కాకినాడ ప్రజలు విజయమని వారికే అంకిత ఇస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో మంచి పథకాలు అమలు చేసి ప్రజా మన్ననలను పొందుతాదని ఆయన హామీ ఇచ్చారు. కొండబాబుతో పాటు కాకినాడ సిటీ టీడీపీ అధ్యక్షుడు మల్లిపూడి వీరు, టీడీపీ కార్యకర్తలు, నాయకులు, లబ్ధిదారులు, యువత, నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ను కలసి శుభాకాంక్షలు తెలియజేసిన ఏపిజేఏసి అమరావతి

అమరావతి,జూన్ 14 (వార్తాప్రభ) : రాష్ట్ర ఆర్థిక శాఖ మాత్యులు గా నియమితులైన పయ్యావుల కేశవని ఏపీ జెఏసి అమరావతి రాష్ట్ర కమిటీ శుక్రవారం కలిసి శు భాకాంక్షలు తెలిపింది. మంత్రులు శాఖలు కేటాయింపు జరిగిన వెంటనే విజయవాడలో అందుబాటులో ఉన్న ఆర్థికశాఖామాత్యులు పయ్యాల కేశవని, ఏపీ జెఏసి అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు ఆధ్వర్యంలో ఏపిజేఏసి అమరావతి రాష్ట్రకమిటి మరియు అమరావతి జేఏసీ సభ్య సంఘాలు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యోగులు కోరుకున్న ప్రభుత్వం రాష్ట్రంలో నేడు అధికారంలోకి రావడం చాలా ఆనందంగా ఉందని తెలియజేస్తూ, భవిష్యత్ లో ఉద్యోగులందరికీ మేలుజరుగుతుందని బావిస్తున్నామని ఏపిజేఏసి అమరావతి స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, స్టేట్ సెక్రటరీ జెనరల్ పలిశెట్టి దామోదరరావు, కోశాధికారి వి.వి.మురళికృష్ణనాయుడు అన్నారు. శుభాకాంక్షలు తెలియజేసిన కార్యక్రమంలో ఏపిరేవిన్యూసర్వీసెస్ అసోషియేషన్ కె.రమేష్ కుమార్, ఏపిపోలీస్ అధికార్లు సంఘం రాష్ట్రఅధ్యక్షులు జనకుల శ్రీనివాసరావు, ఏపీ నాలుగవ తరగతి ఉద్యోగుల అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు యస్. మల్లేశ్వరరావు, ఏపి లేబర్ ఆఫీసర్స్ అసోషియేషన్ బి.కిశోర్ కుమార్, ఏపీ జెఏసి అమరావతి మహిళా విభాగం చైర్ పర్సన్ శ్రీమతి పారే లక్ష్మి, సెక్రటరీ జెనరల్ శ్రీమతి పొన్నూరు విజయలక్ష్మి, గ్రామవార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల అర్జయ్య, యస్టీఆర్ జిల్లా రెవిన్యూసర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు/కార్యదర్శి దేవరపల్లి శ్రీనివాస్, బత్తిన రామకృష్ణ తదితరులు కలసి శుభాకాంక్షలు ఏపిజేఏసి అమవారతి మరియు అనుబందసంఘాల రాష్ట్రకమిటిల తరుపున శుభాకాంక్షలు తెలియజేసారు.

గుబ్బల మంగమ్మ గుడి యాత్రకు వెళ్లిన పెడన ప్రముఖులు

పెడన,జూన్ 14 (వార్తాప్రభ) : పశ్చిమగోదావరి జిల్లాలో వేంచేసి ఉన్న మహిమాన్వితు రాలు శ్రీ శ్రీ గుబ్బల మంగమ్మ గుడి కి పెడన పట్టణానికి చెందిన దేవాంగ ప్రముఖులు చేనేత మరియు కలంకారి వస్త్ర వ్యాపారులు వెళ్లి మ్రొక్కులు చెల్లించుకున్నారు. ఇందులో శ్రీ గంగా పార్వతీ సమేత అగస్తీశ్వర స్వామి దేవాలయం చైర్మన్ పెరిశెట్టి ఓంకారేశ్వరరావు శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి ఆలయం చైర్మన్ బులసర విశ్వనాథం మాజీ చైర్మన్ శ్రీగిరి పేరిశెట్టి యోగానంద రావు కొశనం చంద్రకాంతరావు ఉట్ల ఓంకారం మెట్ల కోటయ్య బుజ్జి అబ్బులు తది తరులు వెళ్ళేరు.

మర్యాదపూర్వక కలయిక: ఎన్డిఏ కూటమి ఘన విజయం అనంతరం.. మచిలీపట్నం ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ నందు స్థానిక పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి గారిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్న మచిలీపట్నం బిజేపీ కృష్ణాజిల్లా ఉపాధ్యక్షుడు వలపర్ల వెంకటేశ్వరరావు, ఈ సందర్భంగా బాలశౌరీని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం బిజేపీ సీనియర్ నేత కూనపరెడ్డి శ్రీనివాసరావు మరియు బిజేపీ సోషల్ మీడియా కన్వీనర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

-గుడివాడ,జూన్ 14 (వార్తాప్రభ) :

ఈ వ్యక్తుల కారణంగానే భార్యాభర్తల మధ్య గొడవలు వస్తాయి.. జాగ్రత్త..

భార్యాభర్తల మధ్య గొడవలు రావడం చాలా కామన్. అయితే, కొంతమంది కారణంగా గొడవలు పెరుగుతాయి. అవేంటో తెలుసుకోండి.మ్యారేజ్ రిలేషన్షిప్ చిరకాలం బాగుండాలంటే నమ్మకం, విశ్వాసంతో పాటు ప్రేమ కూడా ఉండాలి. కానీ, ఈ రోజుల్లో కపుల్స్ బిజీగా ఉండడం వల్ల ప్రేమ తగ్గుతుంది. ఇలా భార్యాభర్తల మధ్య గొడవలు, విడాకులు వస్తూనే ఉంటాయి. కొన్నిసార్లు ఎలాంటి సమస్య లేకపోయినా మూడో వ్యక్తి కారణంగా గొడవలు వస్తాయి. వారిలో అత్తమామలు, స్నేహితులు, కుటుంబ సభ్యులు, కొలిగ్స్ కారణంగా కూడా గొడవలు వస్తాయి. అదెలానో తెలుసుకోండి.

తల్లులు.. తల్లులకి వారి పిల్లలంటే ఇష్టమే. ఎప్పుడు వారిని కంటికి రెప్పలా కాచుకుంటారు. అయితే, ఇది మంచిదే. కానీ, అతి ప్రేమ వల్ల కొడుకు, కూతురు విషయాల్లో జోక్యం చేసుకోవడం, వారు కూడా వాటిని వింటూ పాటించడం చేయొద్దు. ఏ సమస్య అయినా ముందుగా మీరు మీ పార్టనర్ మాట్లాడుకుని సమస్యని సాల్వ్ చేసుకోవడం మంచిదని గుర్తుపెట్టుకోండి. లేదంటే ఇది గొడవలకి దారితీస్తుంది.

అత్తయ్య.. కోడలైనా, అల్లుడైనా.. తమ అత్తలు చేసే కొన్ని విషయాలు నచ్చవు. వారికి కూడా కోడలు, అల్లుడు చేసే పనులు తప్పుగానే అనిపిస్తుంది. కాబట్టి, ఈ విషయం గురించి ముందుగానే మీ పార్టనర్తో మాట్లాడండి. ఎవరు వచ్చి ఏం చెప్పి, ఏం కలుగజేసుకున్నా మీరిద్దరు కూడా ఒకరికొకరు ప్రియారిటీ ఇచ్చుకోండి.

కొలీగ్స్.. నేటికాలంలో ఆడ, మగ ఇద్దరు జాబ్ చేస్తున్నారు. దీంతో ఇంట్లో కంటే ఆఫీస్లోనే ఎక్కువగా టైమ్ సస్పెండ్ చేస్తారు. ఈ నేపథ్యంలో వారి మధ్య సాన్నిహిత్యం పెరగడం సహజం. కానీ, వీటి కారణంగా మీ వివాహ బంధంలో గొడవలు రాకుండా చూసుకోండి. మీరు ఎప్పుడు మీ కుటుంబానికే ఫస్ట్ ప్రయారిటీ ఇవ్వండి.

పిల్లలు.. పిల్లలు పుట్టాక భార్యాభర్తల బాధ్యత పెరుగుతుంది. దీంతో ఇద్దరికీ గడిపే టైమ్ ఉండదు. పిల్లల్ని ఎలా పెంచాలి. ఎలా చూసుకోవాలనే విషయాలపై వాగ్వాదాలు జరుగుతాయి. కానీ, దాంపత్య జీవితాన్ని కాదనుకుని పిల్లల విషయంలో నిర్ణయాలు తీసుకోకూడదు. మీరు చేసే ప్రతి పని పిల్లలకోసమే అన్నట్లుగా చేయొద్దు. మీ వారిని, మీ ఆవిడని కూడా పట్టించుకోవడం మంచిది.

ఫ్రెండ్స్.. ఫ్రెండ్స్ ప్రతి ఒక్కరికీ ఉంటారు. కానీ, మీ ఫ్రెండ్స్ కారణంగా కూడా ఒక్కోసారి గొడవలు రావచ్చు. భర్త కానీ, భార్య కానీ పొసెసివ్గా ఫీల్ అవ్వొచ్చు. కాబట్టి, మీ ఫ్రెండ్స్ కంటే ఎక్కువ టైమ్ని మీ పార్టనర్తో సస్పెండ్ చేయడం మర్చిపోవద్దు. అలా అని ఫ్రెండ్స్ని పక్కనపెట్టడం కాదు. రెండింటిని బ్యాలెన్స్ చేయడం మంచిది.

కృష్ణాజిల్లా కృత్తివెన్ను మం॥ సీతన్నపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన భాజపా నేతలు

● మృతుల కుటుంబాలకి 5 లక్షలు ఎక్స్గేషియా ప్రకటించిన ప్రభుత్వానికీ ధన్యవాదాలు తెలిపిన

మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే గాంధీ..

గుడివాడ,జూన్ 14 (వార్తాప్రభ) : శుక్రవారం తెల్లవారుజామున కృష్ణాజిల్లా కృత్తివెన్ను మండలం సీతనపల్లి దగ్గర జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆరుగురు చనిపోవడం జరిగింది. ఆరుగురికి తీవ్ర గాయాలై మచిలీపట్నంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వారిని ఈరోజు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూర్య లక్ష్మీనారాయణ గాంధీ మాట్లాడుతూ ఈరోజు జరిగిన సంఘటన చాలా బాధాకరం అవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ఆరుగురు చనిపోవడం కలచివేసింది ఆరుగురు చనిపోవడం వల్ల వారి కుటుంబాలు అనేక రకాల ఆర్థిక ఇబ్బందులతో ఉన్న సందర్భంలో కొత్తగా ఎన్నికైన టువంటి సంకీర్ణ ప్రభుత్వంలో చనిపోయిన మృతుల కుటుంబాలకి 5 లక్షలు ఎక్స్గేషియా ప్రకటించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా క్షతగాత్రులకి మెరుగైన వైద్య నిమిత్తం వైద్య సేవలు అందించాలని కోరుతూ.. చనిపోయిన వారి కుటుంబంలో కుటుంబానికి ఒకటి చొప్పున వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇకమీదట ఇలాంటి ప్రమాదాలు జరగకుండా హైవేలు మీద ఏ చర్యలు గైకొనాలనీ డిమాండ్ చేస్తూ మితిమీరిన స్పీడు ప్రజలు కూడా తగ్గించుకోవాలని ఇలాంటి ప్రమాదాలకు గురికా వద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంతం వెంకట గజేంద్ర రావు, జిల్లా కోశాధికారి వై.వి.ఆర్. పాండురంగారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల రాము, జిల్లా యువమోర్చా అధ్యక్షులు అయోధ్య రాము, జిల్లా ప్రధాన కార్యదర్శి శేష్ కుమార్ తదితరులు పాల్గొని బాధితులకు భరోసా ఇచ్చారు.

ప్రపంచ రక్త దాన దినోత్సవాన్ని జరుపుకున్న "వీ.కే.ఆర్ బ్లడ్ డోనార్ సెల్"

గుడివాడ,జూన్ 14 (వార్తాప్రభ) : స్థానిక వీ.కే.ఆర్ అండ్ వీ.ఎన్.బి ఇంజినీరింగ్ కళాశాలకి చెందిన "వీ.కే.ఆర్ బ్లడ్ డోనార్ సెల్" శుక్రవారం ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని జరుపుకున్నది. ఏదైనా యాక్సిడెంట్, అత్యవసర మరియు ఆపరేషన్ సమయాలలో హాస్పిటల్స్ లో ఉన్న వ్యక్తులకు ఎటువంటి సమయం లో అయినా వారికి కావలసిన బ్లడ్ గ్రూప్ రక్తాన్ని అందించడంలో 'వీ.కే.ఆర్ బ్లడ్ డోనార్ సెల్' సఫలీకృతమైందని స్థానిక ఎమ్.ఎల్.ఏ వెనిగండ్ల రాము అన్నారు. ఈ సందర్భంగా అత్యవసర సమయాలలో రక్తదానం చేసిన 60మంది విద్యార్థినీ విద్యార్థులకు ఆయన ప్రశంసాపత్రాలను అందజేశారు. వీ.కే.ఆర్ ఇంజినీరింగ్ విద్యార్థులు రాబోయే రోజులలో కూడా ఇదే స్ఫూర్తితో మరింత మందికి సకాలంలో రక్తదానం చేసి ప్రాణాపాయ స్థితి నుండి కాపాడతారని ఎమ్.ఎల్.ఏ ఆకాంక్షించారు. బ్లడ్ సెల్ ద్వారా గుడివాడ మరియు పరిసర ప్రాంత ప్రజలకు ఎంతో సేవ చేస్తున్న వీ.కే.ఆర్ బ్లడ్ డోనార్ సెల్ వ్యవస్థాపకులు, కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ వేములపల్లి కోదండరామయ్య, డైరెక్టర్ బి. కళ్యాణ్ కుమార్, వీ.కే.ఆర్ బ్లడ్ డోనార్ సెల్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ డా॥ కె. దాశరథి, ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రామ్ ఆఫీసర్ డి.దిలీప్, ట్రైనింగ్ ఆఫీసర్ నూనె ధనుంజయ రావు, అడ్మిషన్స్ ఆఫీసర్ ముక్కపాటి నరేంద్ర లను మరియు విభాగాధిపతులను వెనిగండ్ల రాము ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే రోజులలో కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ మరియు పట్టణ పురప్రజల, వివిధ సంస్థల సహకారంతో నగరాన్ని సశ్యశ్యామలంగా తీర్చిదిద్దడం జరుగుతుందని, యువతకి సాంకేతిక రంగంలో ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం జరుగుతుందని వారు ఈ సందర్భంగా తెలిపారు.

దోసకాయని ఇలా తీసుకుంటే బరువు తగ్గి ఈ సమస్యలు దూరమవుతాయట..

చాలా మంది దోసకాయని పచ్చిగా, ఉప్పు చల్లుకుని, సలాడ్స్లో వేసుకుని తింటారు. అయితే, వీటిని నీటిలో కలిపి తాగడం కూడా మంచిదే ఎందుకో తెలుసుకోండి.దోసకాయ తినడం చాలా మందికి ఇష్టం. వీటిని తినడం వల్ల శరీరానికి పోషకాలు అందుతాయి. కానీ, వీటిని నీటిలో వేసుకుని ఆ నీరు తాగితే మరిన్ని లాభాలు అదుతాయి. నిపుణుల ప్రకారం, ఈ నీటిని పరగడపున తాగితే జబ్బులు వచ్చే సమస్యని తగ్గించుకోవచ్చు. దీని ద్వారా శరీరం హైడ్రేట్గా ఉంటుంది.

ఎలా తయారు చేయాలి?

పై తొక్కని పీల్ చేయండి.

వీటిని చిన్న ముక్కలుగా కట్ చేయండి. ముక్కల్ని రాత్రంతా నీటిలో నానబెట్టండి. ఉదయాన్నే ఈ నీటిని తాగండి. ఇలా తాగితే ఏమేం లాభాలున్నాయంటే..

దోసకాయలోని పోషకాలు.. దోసకాయలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కేలరీలు తక్కువగా ఉంటాయి. విటమిన్స్, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్స్ పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ నీటిని తాగితే విటమిన్ సి, కె, పొటాషియం, మెగ్నీషియం, మాంగనీస్లు పుష్కలంగా అందుతాయి.

జీర్ణక్రియకి.. దోసకాయ తీసుకోవడం వల్ల జీర్ణక్రియ ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులోని పీచు, నీరు, పొట్ట ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అదే విధంగా, ఇందులోని మాయిశ్చరైజింగ్ గుణాలు చర్మాన్ని లోపలనుండి కాపాడతాయి. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రేరేపించి ఛాయని మెరుగ్గా చేస్తుంది.

డీహైడ్రేషన్.. డీహైడ్రేషన్ వల్ల అనేక ఆరోగ్య సమస్యలొస్తాయి. కీరదోసకాయ నీటిని తాగితే అనేక సమస్యల నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోవచ్చు. దోసకాయలో 70 శాతం కంటే ఎక్కువ నీరు ఉంటుంది. ఈ నీరు హైడ్రేషన్ని అందిస్తుంది. ఇది శరీర ఉష్ణోగ్రతని కంట్రోల్ చేస్తుంది.

బరువు తగ్గడం.. ఊబకాయం నుండి బయటపడేందుకు, బరువు తగ్గడానికి పరగడపున దోసకాయ నీరు తాగడం మంచిది. దీని వల్ల పోషకాలు గ్రహించడం ఈజీ అవుతుంది. వీటిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. కరిగే ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీవక్రియని ప్రోత్సహిస్తుంది. ఫైబర్ ఉండడం వల్ల కడుపు నిండుగా ఉంటుంది. అతిగా తినకుండా ఉంటాం. బరువు కంట్రోల్ అవుతుంది. మెటబాలిజం పెరగడం వల్ల కేలరీలు తగ్గుతాయి. కొవ్వు కరుగుతుంది.

మైలవరం మండలంలో పెట్రేగిపోతున్న మట్టి మాఫియా

- అక్రమార్కులకు బంగారు'గని' గా మారిన ఇరిగేషన్ చెరువులు
- చంద్రాల నల్లచెరువు ను తోడేస్తున్నారు
- చెరువులో తుమ్మ చెట్లను సైతం పెకలించి మట్టి తోడేస్తున్న వైనం
- ఇరిగేషన్ అధికారుల ఆచూకీ ఎక్కడ ?
- పట్టించుకోని రెవిన్యూ అధికారులు...!
- అక్రమార్కుల నుంచి నల్ల చెరువును కాపాడాలంటున్న గ్రామస్తులు

ఎన్టీఆర్ జిల్లా,మైలవరం మండలం లో మట్టి మాఫియా పెట్రేగిపోతోంది. మండల పరిధిలోని పలు గ్రామాలలో అక్రమార్కులు ఇరిగేషన్ చెరువులలో మట్టి మాఫియా కు తెరలిపారు. చంద్రాల గ్రామ రెవిన్యూ పరిధిలోని నల్ల చెరువు మట్టి అక్రమార్కులకు బంగారు 'గని'గా మారింది.ఎలాంటి అనుమతులు లేకుండా ఇరిగేషన్ చెరువు నుంచి వందల క్యూబిక్ మీటర్ల మట్టిని అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. గ్రామాంలో పలుకుబడి ఉన్న రాజకీయ నాయకులు ప్రభుత్వ అనుమతులు లేకుండా చెరువులో మట్టిని బొక్కేస్తున్నారు.మైలవరం మండలంలో ఇసుక మాఫియాకు పాల్పడేవారు కొందరైతే మట్టి మాఫియాకు పాల్పడేవారు మరికొందరు.ఇలా వీరి అక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుందని స్థానిక ప్రజలు పదవి విరుస్తున్నారు.

మైలవరం,జూన్ 14 (వార్తాప్రభ) : చంద్రాల గ్రామ శివారులోని నల్ల చెరువు లో ప్రభుత్వ అనుమతు లు లేకుండా కొంతమంది అక్రమార్కులు శుక్రవారం యధేచ్ఛగా మట్టిని తరలించి జేబులు నింపుకుంటున్నారు.నల్ల చెరువులో అనుమతులు లేకుండా మట్టి తోలకాలు జరుగుతున్నాయని తెలిసినా ఇరిగేషన్ అధికారులు గానీ రెవిన్యూ అధికారులు కాని అటువైపు కన్నెత్తి చూడటంలేదు.చెరువు నుంచి ఇంత పెద్ద ఎత్తున మట్టి తరలిస్తున్నా రెవిన్యూ ఇరిగేషన్ అధికారులు ఏం చేస్తున్నారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.ట్రాక్టర్ల ద్వారా ఎవరికివారు ఇష్టాను సారంగా అక్రమం గా మట్టి తరలిస్తూ నల్ల చెరువు ను కొళ్లగొడుతున్నారు. చెరువులో తుమ్మ చెట్లను సైతం పెకలించి మట్టి తోడేస్తున్నారు:జెసిబి తో మట్టి తోడే క్రమంలో అడ్డువచ్చిన తుమ్మ చెట్లను సైతం పెకలిస్తున్నారు. మట్టిని తరలించడం ద్వారా పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయి. దీంతో చెరువు ప్రమాదకరంగా మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధి కారులు స్పందించి చంద్రాల నల్ల చెరువులో జరుగుతున్న మట్టి మాఫియాను అరికట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నా రు.

రిలీజ్ డేట్ మార్చుకున్న దేవర.. వాయిదా పడ్డ పుష్ప2



వార్తాప్రభ సినిమా..

యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం దేవర. వాస్తవానికి ఈ సినిమా ఏప్రిల్ ఐదోతేదీనే విడుదల కావాల్సి ఉంది. అయితే సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ స్వరాలందించడంలో ఆలస్యం కావడంతో అక్టోబరు 10వ తేదీన విజయదశమి సందర్భంగా విడుదల తేదీని చిత్ర యూనిట్ ప్రకటించింది. అయితే ఈ సినిమా విడుదల తేదీని మరోసారి మార్చారు. రెండువారాలు ముందుకు జరిపి సెప్టెంబరు 27వ తేదీకి తీసుకొచ్చారు. ఇలా తేదీని ముందుకు తీసుకురావడంవల్ల ఏ సినిమాతోను పోటీ ఉండదని, సింగిల్ సినిమాగా కలెక్షన్లు భారీగా కొల్లగొట్టొచ్చని దేవర టీమ్ అంచనా వేస్తోంది. ఓజీ వాయిదా పడటంతో.. సెప్టెంబరు 27వ తేదీన సుజిత్ దర్శకత్వంలో పవన్ కల్యాణ్ నటిస్తున్న ఓజీ సినిమా విడుదల కావాల్సి ఉంది. అయితే ఆ సినిమా షూటింగ్ ఆలస్యం కావడంతో వచ్చే ఏడాదికి మార్చారు. దీంతో సెప్టెంబరు 27పై దేవర కర్చీఫ్ వేసింది. జాన్వీకపూర్ కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాకు కొరటాల శివ దర్శకుడు. పాన్ ఇండియా సినిమాగా తెలుగు, తమిళం, కన్నడం, మళయాళం, హిందీలో ఒకేసారి విడుదల కాబోతోంది. రాజీపడని సుకుమార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా నటిస్తున్న పుష్ప2 చిత్రంపై మొదటి నుంచి అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ సినిమాను ఈ ఏడాది ఆగస్టు 15వ తేదీన విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. అయితే పుష్ప2కు సంబంధించిన వీఎఫ్ఎక్స్ పనులపై దర్శకుడు సుకుమార్ రాజీపడటంలేదని తెలుస్తోంది. దీంతో సినిమా విడుదల వాయిదా పడినట్లేనని సోషల్ మీడియాలో వార్త వైరలవుతోంది. రష్మిక, ఫహద్ ఫాజిల్.. తదితరులు నటిస్తున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ దాదాపు రూ.400 కోట్ల భారీ బడ్జెట్ తో రూపొందిస్తోంది. షూటింగ్ కూడా అనుకున్న సమయానికింటే ఎక్కువగానే పట్టే అవకాశం ఉందంటున్నారు. ఈ రెండు కారణాలు కలిసి సినిమా విడుదలను వాయిదా వేయించేలా ఉన్నాయంటున్నారు.

మెగాస్టార్ సినిమాలో ఛాన్స్ కొట్టేసిన సమంత

తెలుగులో స్టార్ హీరోయిన్ గా ఉన్న సమంత గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఇప్పటికే కొన్ని మంచి సినిమాల్లో తన నటనద్వారా తనను తాను నిరూపించుకోవడమే కాకుండా స్టార్ హీరోయిన్ గా పేరు తెచ్చుకుంది. మయోసైటిస్ సోకడంతో చికిత్స చేయించుకునేందుకు సినిమాలకు ఏడాది సమయం విరామం ప్రకటించింది. ఆ సమయంలో నిర్మాతల దగ్గర నుంచి తీసుకున్న అడ్వాన్స్ లను కూడా తిరిగి వెనక్కిచ్చేసింది. తాజాగా కథలను వింటూ సొంత నిర్మాణ సంస్థలో ఓ సినిమా చేస్తోంది. ఇది కథానాయిక ప్రాధాన్యం గల సినిమా. రిక్వెస్ట్ చేసిన గౌతమ్ మీనన్ ప్రస్తుతం సిటాడెల్ వెబ్ సిరీస్ చేస్తోంది. ఇది త్వరలోనే విడుదల కాబోతోంది. వరుణ్ ధావన్ హీరోగా నటించాడు. తాజాగా ఈ బ్యూటీకి మళయాళ మెగాస్టార్ మమ్ముట్టి నుంచి ఓ బంపర్ ఆఫర్ వచ్చింది. గౌతమ్ వాసుదేవ మీనన్ దర్శకత్వంలో మమ్ముట్టి ఓ సినిమా చేయబోతున్నారు. ఈనెల 15వ తేదీన చెన్నైలో షూటింగ్ ప్రారంభమవుతోంది. సమంత చేసిన మొదటి సినిమా ఏ మాయ చేశావేకు దర్శకుడు కూడా గౌతమ్ మీననే. అతను రిక్వెస్ట్ చేయడంతో ఈ సినిమాలో చేయడానికి సమంత ఒప్పుకుందని తెలుస్తోంది. 20వ తేదీన సెట్స్ లో చేరబోతోంది. 72 ఏళ్ల వయసులో కూడా కుర్రాడిలా.. మమ్ముటి, సమంత కలిసి గతంలో ఓ వాణిజ్య ప్రకటన చేశారు. మమ్ముట్టితో తొలిసారి వెండితెరను సామ్ పంచుకోబోతోంది. వరుసగా సూపర్ హిట్లను అందిస్తూ మమ్ముట్టి మంచి జోరుమీదున్నారు. భ్రమయుగంతో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టారు. ప్రస్తుతం రెండు సినిమాలు చేస్తున్నారు. సమంతతో చేయబోయేది మూడో సినిమా. 72 సంవత్సరాల వయసులోను కుర్ర హీరోలా మమ్ముట్టి సినిమాలు చేస్తుండటం ఆశ్చర్యపరుస్తోందని మాలీవుడ్ ప్రముఖులు వ్యాఖ్యానిస్తున్నారు. యాక్షన్ థ్రిల్లర్ గా ఈ సినిమా రూపుదిద్దుకోబోతోంది.

నెటిజన్‌కు రష్మిక అదిరిపోయే రిప్లై

తెలుగులో స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది రష్మిక మందన్నా. ఈ మధ్య శ్రీలీల కాస్తా హడావిడి చేసినప్పటికీ...ఆమె నటించిన సినిమాలన్నీ కూడా బాక్సాఫీస్ వద్ద ఫెయిల్ కావడంతో శ్రీలీలపై ఫ్లాప్ హీరోయిన్ ముద్ర పడింది. ఇక పొడుగు కాళ్ల సుందరి పూజా హెగ్డెకు తెలుగులో పెద్దగా అవకాశాలు లేకపోవడంతో ప్రస్తుతం రష్మిక మందన్నానే టాప్ ప్లేస్‌లో కొనసాగుతున్నారు. రష్మిక మందన్నా నటించిన సినిమాలు బాక్సాఫీస్ సూపర్ హిట్ కావడంతో ఆమె నెంబర్ వన్ స్థానంలో కొనసాగుతుంది. గతేడాది పుష్ప, సీతారామం, యానిమల్ వంటి సూపర్ హిట్లను తన ఖాతాలో వేసుకుంది. ఇక రష్మిక మందన్నా రాబోవు సినిమాల లిస్ట్ కూడా చాలా పెద్దగానే ఉంది. తెలుగులో అల్లు అర్జున్ పుష్ప-2తో పాటు నితిన్‌తో మరో సినిమా చేస్తోన్న హాట్ బ్యూటీ బాలీవుడ్‌లో షాహిద్ కపూర్, విక్కి కౌశల్‌తో వరుస సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా మారింది. సినిమాల్లో నటిస్తూనే సోషల్ మీడియాలో కూడా యాక్టివ్‌గానే ఉంటోంది. తాజాగా సోషల్ మీడియాలో ఓ అభిమానికి రిప్లై ఇచ్చి వార్తల్లో నిలిచింది.

శివాజీ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో... వెనిగండ్ల అల్లుడు ప్రతాప్ జన్మదిన వేడుకలు

- వృద్ధుల మధ్య పుట్టినరోజు జరుపుకోవడం అభినందనీయం : శివాజీ..

గుడివాడ,జూన్ 14 (వార్తాప్రభ) : స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పెద్ద అల్లుడు పిన్నమనేని ప్రతాప్ పుట్టినరోజు వేడుకులు వృద్ధుల మధ్య జరుపుకోవడం అభినందించదగిన విషయమనీ శివాజీ ఫ్రెండ్స్ సర్కిల్ ప్రెసిడెంట్ శివాజీ అన్నారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అల్లుడు పిన్నమనేని ప్రతాప్ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం స్థానిక నాగవ రప్పాడు శివారు లింగవరం రోడ్.. మహిళా సంఘం ఆధ్వర్యము లోని వృద్ధాశ్రమం నందు శివాజీ ఫ్రెండ్స్ సర్కిల్ అధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ మరియు ఉచిత అన్నదానం వితరణగా పంపిణీ చేశా రు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ వెనిగండ్ల రాము గెలుపుకోసం అహర్నిశలు శ్రమించిన ప్రతాప్ పుట్టిన రోజున వృద్ధుల మధ్య జరుపు కోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ సభ్యులు కఠారి రాంబాబు, ప్రసన్న కుమార్, అడపా రాఘవేంద్ర, పర్వ తనేని దుర్గేష్, సునీల్, మహేష్, సజ్జా సునీల్, డిజె స్వామి, పెనుమూడి పూర్ణ, అశ్రమ ఇన్‌ఛార్జి గోగినేని సరళ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతలను ఘనంగా సత్కరించిన.... ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

- నిరుపేదలకు అన్నదానం చేసిన శాయన కృష్ణార్జునరావు లు..

గుడివాడ,జూన్ 14 (వార్తాప్రభ) : ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం కొత్త మున్సిపల్ ఆఫీస్ రోడ్ లోని చిన్నం గంగాధర్ ఇంటి వద్ద ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా శాయన కృష్ణార్జున రావు, కన్నగర్ల బాలమురళీకృష్ణ లకు సన్మానం చేయడం జరిగింది. శాయన కృష్ణార్జున రావు 41సార్లు మరియు కనగార్ల మురళీకృష్ణ 46 సార్లు రక్తదానం చేసి ఎందరికో ప్రాణదానం చేసి ఉన్నారు. వీరిని సన్మానించుకోవటం గుడివాడ వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు సంతోషకరమని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమం లో అధ్యక్షులు పామర్తి కేశవ రావు, ట్రెజరర్ ఎన్. శేషగిరిరావు, మాజీ ఏపిపి బొగ్గారపు తిరుపతయ్య, జిల్లా అదనపు కార్యదర్శి సిహెచ్ మల్లిక్, ఎం.వీరశేఖర్, చిన్నం గంగాధర్, సామి రామ్మోహన్ రావు, గంట చంద్రశేఖర్, కె. నాగిరెడ్డి, ఉమా మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు అభినందనలు తెలిపిన మానవతా స్వచ్ఛంద సంస్థ, గుడివాడ.

గుడివాడ,జూన్ 14 (వార్తాప్రభ) : స్థానిక శాసనసభ్యులు వెనిగండ్ల రాముని రాజేంద్రనగర్ లోని ఆయన స్వగృహంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులందరూ ప్రెసిడెంట్ దండమూడి జయలక్ష్మి ఆధ్వర్యంలో కలిసి, వారిని పూలబొకేల శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ సందర్భంగా మనస్ఫూర్తిగా సభ్యులందరూ రాముకు అభినందనలు తెలియజేశారు. ఈ అభినందన కార్యక్రమం లో ప్రెసిడెంటు దండమూడి జయలక్ష్మి మరియు ఉమ్మడి కృష్ణాజిల్లా చైర్మన్ పొట్లూరి వీర శేషగిరి రావు లు వీరిరువురు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ యొక్క కార్యక్రమాలు సేవలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పిన్నమనేని వేణుగోపాలరావు, కోశాధికారి గోపి రెడ్డి, డైరెక్టర్ దండమూడి సీతారామస్వామి, కార్యవర్గ సభ్యులు చలువాది వెంకట మోహన్ రావు గంటా చంద్రశేఖ-ర రావు, అడ్వైజరీ బోర్డు సభ్యులు నందమూరి పద్మజ, గుత్తాలక్ష్మి, శైలజ, సభ్యులు రాధ, నాగలక్ష్మి, కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ జవాజి గంగరాజు, మెరుగు మాల బ్రహ్మయ్య, కొల్లా బత్తుల రామకృష్ణ, సామినేని రామ్మోహన్రావు బి రాధాకృష్ణ ఘంటసాల రామకృష్ణ శ్రీనివాస రావు, రియల్ న్యూస్ ఫౌండర్ కృష్ణ రావు, లక్ష్మయ్య ఇతర సభ్యులు విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

మొదటి ఐదు సంతకాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

- తెలిపిన బిజెపి మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే గాంధీ

గుడివాడ,జూన్ 14 (వార్తాప్రభ) : రాష్ట్ర ప్రభుత్వం నిన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు మొదటి సంతకంగా మెగా డీఎస్సీ ని ప్రకటించారు. ఇది రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 16347 పోస్టుల భర్తి కి జీవో విడుదల చేయడం ద్వారా నిరుద్యోగులకి గొప్ప వరంగా ఉంటుందని బిజెపి మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ (గాంధీ) ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానిక పార్టీ ఆఫీస్ నందు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం పేదల పక్షపాతి ప్రభుత్వం అనడంలో ఎటువంటి సందేహం లేదని అన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేయడంద్వారా స్తల యజమానుల భయాలను తొలగించ్చిందని, పెన్షన్ దారులకు 3000 ఇచ్చే పెన్షన్ ని 4000 చేయడం ద్వారా వృద్ధులకు వికలాంగుల కు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని, అన్నా క్యాంటీన్ లను పునరుద్ధరించడం ద్వారా లక్షలాదిమంది పేదలకి ఐదు రూపాయల తోటే అన్నం దొరకడం పేదవారిపట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను తెలియజేసిందని, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా నైపుణ్యతను పెంచడమే కాకుండా తద్వారా అనేక ప్రైవేట్ ప్రభుత్వ రంగాలలో ఉద్యోగాలు పొందేందుకు వీలవుతుందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే అన్ని అవకాశాలను అందిపుచ్చుకోవాలని తద్వారా తమ కుటుంబాల ఆర్థిక అభివృద్ధిని సాధించాలని ఆకాంక్షించారు. మొదటి ఐదు సంతకాల ద్వారా అనేక ప్రజాకర్షణ పథకాలకు వాటి పరిష్కారానికి కృషిచేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

గుడివాడ పట్టణంలో త్రాగునీటి సమస్యల...పరిష్కారానికి శాశ్వత చర్యలు : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- పురపాలక సంఘ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము...

వెనిగండ్ల రాము గారు ఎంఎల్ఏ గా గెలిచిన సంధర్భంగా గుడివాడ నియోజకవర్గ రూరల్ మండల పరిధిలోని వలివర్తిపాడు గ్రామం॥ గూడెంలో తెలుగుయువత గుడివాడ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు దొండపాటి మహేష్ సారధ్యంలో కేక్ కట్ చేసి పార్టీ కోసం కష్టపడిన 80 మంది యువతికి భోజనం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం నాయకులు పెద్దు శ్రీకాంత్ గారు మరియు తెలుగుయువత గుడివాడ నియోజకవర్గం అధ్యక్షుడు గోవాడ శివ తదితరులు పాల్గొన్నారు.

-గుడివాడ,జూన్ 14 (వార్తాప్రభ) :

గుడివాడ,జూన్ 14 (వార్తాప్రభ) : శుక్రవారం గుడివాడ పురపాలక సంఘ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో మున్సిపల్ వాటర్ వర్క్స్.... ఇంజనీరింగ్ అధికారులు మరియు 36 వార్డుల పరిధిలోని సచివాలయ ఇమ్యూనిటీ కార్యదర్శులతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము రివ్యూ సమావేశం నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత తొలిసారి మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యే రాముకు కమిషనర్ సుబ్రహ్మణ్యం, మున్సిపల్ అధికారులు పుష్పగుచ్చాలు అందజేసి గౌరవ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తాగునీటి సమస్యలకు గల కారణాలను సంబంధిత శాఖల అధికారుల ద్వారా ఎమ్మెల్యే రాము అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో త్రాగునీటి సమస్యలకు గల కారణాలు.. అమృత్ ఫేజ్ 1, ఫేజ్ 2, పనుల వివరాలను సంబంధిత అధికారులు ఎమ్మెల్యే రాముకు తెలియజేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య పూరిత విధానాల వల్ల కలిగిన నష్టాన్ని సమావేశంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు రాముకు తెలియజేశారు. డ్రైనేజీ మరియు త్రాగునీటి సమస్యలకు గల ముఖ్య కారణాలను అధికారుల నుండి విషయాలు తెలుసుకున్న ఎమ్మెల్యే రాము.. సమస్యల పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ ఏ.ఈ.లు, తమకు కేటాయించిన వార్డుల పరిధిలో ఎన్ని ఇంటర్ కనెక్షన్స్ ఉన్నాయో పరిశీలించి రెండు రోజుల్లో నివేదిక ఇవ్వాలని కమిషనర్ సుబ్రహ్మణ్యం ఆదేశించారు. అదేవిధంగా సచివాలయ ఇమ్యూనిటీ కార్యదర్శులు క్షేత్ర స్థాయి సమస్యలు గుర్తించాలని కమిషనర్ సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేనిగండ్ల రాము మాట్లాడుతూ త్రాగునీటి సమస్యల పరిష్కారానికి కోట్లాది రూపాయలతో నిర్వహించిన అమృత్ స్కీం పనులు కూడా గత ప్రభుత్వం సక్రమంగా చేయకపోవడం దారుణమని మండిపడ్డారు. అమృత్ స్కీం ద్వారా వేసిన కొత్త ట్యాప్‌లకు.. పాత పైప్ లైన్ల నుండి కనెక్షన్లు ఇవ్వడం వలన త్రాగు సమస్య తగ్గకపోగా మరింత పెరిగిందని ఆయన అన్నారు. ప్రతి ఇంటికి ట్యాంకులతో పని లేకుండా త్రాగు నీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నేను ఏం చేయాలో అధికారులు చెప్పాలనీ, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో మనందరం కలిసి పని చేద్దామని ఎమ్మెల్యే రాము రివ్యూ సమావేశంలో అధికారులను ఉద్దేశించి పేర్కొన్నారు. ఈ రివ్యూ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ కృష్ణా రావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మాజీ ప్రతిపక్ష నేత లింగం ప్రసాద్, సీనియర్ మాజీ కౌన్సిలర్ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, పురపాలక సంఘ పరిధిలోని అధికార యంత్రాంగం, సచివాలయ కార్యదర్శులు మరియు పలువురు మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188